జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 14 విశాఖపట్నం మంగళవారం 28 సెప్టెంబరు 2021 8 పేజీలు వెల : 5.00

## మోదీ చేతుల మీదగా...

# ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రారంభం





న్యూఢిల్లీ, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 'ప్రధానమంత్రి డిజిటల్ హెల్త్ మిషన్' పేరుతో ఈ కార్యక్రమం చేపట్టనున్నామని గత ఏడాది ఆగస్టు 15 న ఎర్రకోట నుండి ప్రధాన మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని పైలట్ దశలో ఆరు కేంద్రపాలిత ప్రాంతాలు.. అండమాన్ అండ్ నికోబార్, చండీగఢ్, దాద్రా అండ్ నాగర్ హవేలీ, డామన్-డయు, లఢక్, లక్షద్వీప్, పుదుచ్చేరిలో అమలు చేయనున్నారు. దీనికి ముందు, ఈ కార్యక్రమం గురించి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ తెలియజేస్తూ, 2020 ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రధాని ప్రకటించిన ఆయుష్మాన్ డిజిటల్ మిషన్ సోమవారం ప్రారంభం కాబోతుండటం సంతోషంగా ఉందని అన్నారు. ఆరోగ్య రంగంలో విప్లవాత్మక (మిగతా 2లో..)

# భారత్ బంద్ ప్రశాంతం



న్యూఢిల్లీ, హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: వివాదాస్పద సాగు చట్టాల బిల్లుకు వ్యతిరేకంగా రైతు సంస్థలు ఇచ్చిన 'భారత్ బంద్' దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన బంద్ మధ్యాహ్నం 4 గంటల వరకూ కొనసాగింది. పంజాబ్, హర్యానాల్లో జాతీయ రహదారులు, రాష్ట్ర హైవేలు, లింక్ రోడ్లు, రైల్వే ట్రాక్‌లను రైతులు దిగ్బంధం చేశారు. రోడ్లు, రైల్ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పంజాబ్‌లో రైతులు 350కి పైగా ప్రాంతాల్లో నిరసనలు చేస్తున్నారు. ప్రదర్శనా స్థలాల్లో శాంతి భద్రతల పరిస్థితిని కాపాడాలని పోలీసు బలగాలకు పంజాబ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏజీడీపీ) ఆదేశాలిచ్చారు. ధర్నా ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఉంచారు. హర్యానాలోనూ హైవేలు దిగ్బంధం చేశారు. ఒక్క జింద్ జిల్లాలోనే 25 ప్రాంతాలను దిగ్బంధం చేశారు. పశ్చిమ బెంగాల్‌లోనూ వామపక్షాలు బంద్‌కు దగడంతో రైళ్ల రాకపోకలకు అవాంతరాలు ఏర్పడ్డాయి. బంద్ సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దుకాణాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మూసి ఉంచాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపునిచ్చింది. అయితే అత్యవసర సేవలైన ఆసుపత్రులు, మెడికల్ షాపులు, సహాయం, పునారావాస కార్యక్రమాలు, వ్యక్తిగత ఎమెర్జెన్సీ పనులకు హాజరయ్యే వారికి బంద్ నుంచి మినహాయింపు ఇచ్చింది. స్వచ్ఛందంగా, శాంతియుతంగా బంద్ పాటించాలని కోరింది. కాగా, బంద్‌కు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించారు. పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ బంద్‌కు మద్దతు ప్రకటించారు. బీహార్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ భారత్ బంద్‌లో పాల్గొంటున్నట్టు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాలు కూడా బంద్‌కు పూర్తి మద్దతు ప్రకటించాయి. నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటామని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

# పొంగుతున్న వాగులు, వంకలు





విశాఖపట్నం, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: గులాబ్ తుఫాన్ ప్రభావంతో ఆదివారం సాయంత్రం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పునరావాస చర్యలు కొనసాగుతున్నాయి. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు తొలగిస్తున్నారు. కంట్రోల్ రూమ్ నుంచి అధికారులు ఫీల్డ్ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. చాలచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురస్తాయి. సముద్రం అలజడిగా ఉంది. మత్స్యకారులు మంగళవారం వరకు వేటకు వెళ్ళరాదు. ప్రజలు ఇంటి నుంచి బయటకు రావొద్దు. సురక్షితంగా ఇంట్లోనే ఉండాలి' అని విపత్తు నిర్వహణశాఖ కమిషనర్ కె కన్నబాబు తెలిపారు.

విశాఖపట్నం: మేఘాద్రిగడ్డ రిజర్వాయర్ గేట్లను ఎత్తిన ఇరిగేషన్ అధికారులు నీటిని కిందకు విడుదల చేశారు.

గుంటూరు: తాడేపల్లి సీతానగరంలో ఉదయం నుంచచి కురుస్తున్న భారీ వర్షానికి కొండ పై నుంచి బండరాయి జారిపడింది. సంఘటన స్థలాన్ని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పరిశీలించారు.

పశ్చిమగోదావరి: నిడదవోలు మండలం కంసాలి పాలెం వద్ద ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ముంపు గ్రామలనుఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు, ఆర్డీఓ. తహసీల్దార్ పరిశీలించారు.

తూర్పుగోదావరి: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో గులాబ్ తుఫాన్ కారణంగా బురద కాలువకు రెండు మండలాల పరిధిలో వెయ్యి ఎకరాలలోని పంట పొలాలు నీట మునిగాయి.

విజయవాడ: వన్ టౌన్ చిట్టి నగర్ సొరంగం వద్ద కొండ రాళ్లు విరిగిపడ్డాయి. రాత్రి నుంచి కురుస్తున్న వర్షం వల్ల కొండ చరియలు జారిపడ్డాయి. అయితే ఈ ఘటనలో స్థానికులకు ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇళ్లను ఖాళీ చేపిస్తున్నారు. 20 కుటుంబాలను షెల్టర్ హొమ్స్‌కు తరలించారు. (మిగతా 2లో..)

# 'ప్రజల అవసరాలకు తగ్గట్టుగా విద్య ఉండాలన్నదే ఉద్దేశం': సురేష్



అమరావతి, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్య ఉండాలన్నదే తమ ఉద్దేశమని ఏపీ విద్యాశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేళం లో మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఎయిడెడ్ విద్యాసంస్థల్లో సంస్కరణల కోసం కమిటీ వేశామని తెలిపారు. (మిగతా 7లో..)

## మృతుల కుటుంబాలకు..

# రూ. 5 లక్షల ఆర్థిక సాయం

- అధికారులకు సీఎం వైఎస్ జగన్ ఆదేశం
- తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



అమరావతి, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: గులాబ్ తుపాను, అనంతర పరిస్థితులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుపాను ప్రభావిత ప్రాంతాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. తుపాను అనంతర పరిస్థితులను సీఎస్ ఆదిత్య నాథ్ దాస్ సీఎం జగన్‌కు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వర్షం తగ్గుముఖం పట్టగానే యుద్ధ ప్రాతిపదికన విద్యుత్‌ను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అరగంటకూ విద్యుత్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తెచ్చుకోవాలని సూచించారు. ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకుని, విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆదేశించారు. ఇవాళ కూడా అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సీఎస్‌కు ఆదేశించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. బాధిత ప్రాంతాల్లో మానవతా దృక్పథంతో ఉదారంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. బాధితులకు సహాయం చేయడంలో వెనకడుగు వేయొద్దని అన్నారు. సహాయక శిబిరాల్లో అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, మంచి వైద్యం, రక్షిత తాగునీరు అందించాలన్నారు. అవసరమైన అన్నిచోట్లా సహాయక శిబిరాలను తెరవాలని సీఎం అధికారులను ఆదేశించారు. విశాఖ నగరంలో ముంపు ప్రాంతాల్లో (మిగతా 2లో..)



## ధర్మపథం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్

తాడేపల్లి, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: దుర్గగుడిలో ధర్మపథం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ధర్మ ప్రచారం కోసమే ప్రత్యేకంగా ధర్మపథం కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం మొదలుపెట్టింది. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధర్మపథం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో దేవాదయశాఖమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—— డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# పొంగుతున్న వాగులు, వంకలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తరాంధ్ర జిల్లాలపై తీవ్ర ప్రభావం గులాబ్ తుఫాన్ ప్రభావంతో ఉత్తరాంధ్రలో తీరం వెంట గంటకు 80-90 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. కోస్తాంధ్ర జిల్లాల్లోనూ అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జోరు వర్షాలతో నాగావళి పరవళ్లు తొక్కుతోంది. తోటపల్లి ప్రాజెక్ట్ వద్ద నీటి ప్రవాహం పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మడ్డువలస వద్ద కూడా అదే పరిస్థితి ఉంది. హిర మండలం గొట్టాబ్యారేజీ వద్ద వంశధారలో నీటి ప్రవాహం పెరగడంతో 22 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడిచిపెడుతున్నారు.

ఇన్ ఫ్లో ఎక్కువగా ఉంది

విశాఖ మేఘాద్రి గడ్డ రిజర్వాయర్‌లో నీరు గరిష్ఠ స్థాయికి చేరింది. అరవై ఒక్క అడుగుల గరిష్ఠ స్థాయిలో నీరు ఉండే ఈ రిజర్వాయర్లో తాజాగా 61 అడుగుల నీరు చేరింది. ఇంకా ఎగువ ప్రాంతాల నుంచి ఇన్ ఫ్లో కూడా ఎక్కువగా ఉంది. దీంతో అధికారులు అర్ధరాత్రి 2 గంటల సమయంలో డ్యామ్ నాలుగు గేట్లను ఎత్తి 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడిచిన 12 సంవత్సరాల్లో ఈ మధ్య ఎప్పుడూ కూడా రిజర్వాయర్లోకి ఈ రకంగా వర్షపు నీరు రాలేదని అధికారులు తెలిపారు.

గోదావరి జిల్లాలోనూ గులాబ్ ఎఫెక్ట్

తూర్పుగోదావరి జిల్లాలో గులాబ్ తుఫాన్ ఎఫెక్ట్‌తోతో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరడంతో జలమయమయ్యాయి. ఏజెన్సీలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గోకవరం మండలం ఇటికాయల పల్లి గ్రామంలో ఇళ్లలోకి నీరు రావడంతో మోటార్లతో నీటిని తోడు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజమండ్రి నగరంలో పలు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కాతేరులో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. జిల్లాలో కడియం మండలంలో అత్యధిక వర్షపాతం 137.2 మిల్లీమీటర్లు నమోదయింది. ఏజెన్సీలో కూడా ఏకదాటిగా వర్షం కురుస్తోంది.

ఈ నెల 28న మరో అల్పపీడనం

ఈశాన్య, తూర్పు మధ్య బంగాళాఖాతంలో సోమవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఈశాన్య బంగాళాఖాతంలో 28వ తేదీన అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారి ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీరం దాటే సూచనలున్నాయని భావిస్తున్నారు.

ఉత్తరాంధ్రకు వరద హెచ్చరిక

ఆదివారం రాత్రి నుంచి శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విజయనగరం, విశాఖ జిల్లాలోని అనేక చోట్ల భారీ వర్షాలు పడ్డాయి. ఉభయగోదావరి జిల్లాల్లోను వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల వల్ల వంశధార, మహేంద్ర తనయ నదులు పొంగి ప్రవహించే అవకాశం ఉందని ఐఎండీ సూచించింది.

27 మండలాల్లో 'గులాబ్' ప్రభావం

తుపాను దృష్ట్యా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ముందస్తు జాగ్రత్తలు చేపట్టింది. 27 మండలాలపై తుపాను ప్రభావం అధికంగా ఉంటుందని అంచనా వేసి యుద్ధప్రాతిపదికన పరికరాలు, సిబ్బందిని తరలించేందుకు వాహనాలను సిద్ధం చేశారు. 276 ప్రైవేటు క్రేన్లు, 64 జనరేటర్లు అందుబాటులో ఉంచారు. 25,500 విద్యుత్ స్థంభాలు, 2,732 ట్రాన్స్‌ఫార్మర్లు స్టోర్‌లో ఉంచారు.

ప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం

తుపాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఆ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న 86 వేల కుటుంబాలను గుర్తించి తుపాను షెల్టర్లకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర స్థాయిలో 24 గంటలు పనిచేసేలా 'స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్' ఏర్పాటు చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో 1400 మందితో 70 బృందాలు, విజయనగరం జిల్లాలో 700 మందితో 35 బృందాలు, విశాఖపట్నం జిల్లాలో 1440 మందితో 72 బృందాలను రంగంలోకి దించారు. పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించారు. తుపాను నేపథ్యంలో ఏపీఈపీడీసీఎల్ చేపట్టిన ఏర్పాట్లపై డిస్కం సీఎండీ కె.సంతోషరావుతో కలసి ఇంధన శాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్ సమీక్ష నిర్వహించారు. లైన్‌మెన్ నుంచి చైర్మన్ వరకూ ఎవరికీ సెలవులు ఉండవని, తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మోదీ చేతుల మీదగా...ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మార్పులను ఈ కార్యక్రమం తీసుకు వస్తుందన్నారు. కాగా, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం-జేఏవై) మూడవ వార్షికోత్సవం రోజునే దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రారంభమవుతుడటం విశేషమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.ప్రధానమంత్రి డిజిటల్ హెల్త్ మిషన్ కింద దేశంలోని పౌరులందరికీ హెల్త్ ఐడీ అందిస్తారు. హెల్త్ అకౌంట్‌గా కూడా ఇది ఉపయోగపడుతుంది. దీని ఆధారంగా ప్రతీ ఒక్కరి ఆరోగ్య సమాచారాన్ని అందులో పొందుపరుస్తారు. దీంతో ఎవరైనా భవిష్యత్తులో అనారోగ్యం బారిన పడి చికిత్స అందించాల్సి వచ్చినా, మెడిసిన్స్ తీసుకోవాల్సి వచ్చినా ఈ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ఉపయోగపడుతుంది. ఏదైనా ఆసుపత్రికి వెళ్లినప్పుడు తమ హెల్త్ ఐడీ నమోదు చేయగానే ఆటోమేటిక్‌గా ఆ రోగి పూర్తి ఆరోగ్య సమాచారం డాక్టర్లకు కనిపిస్తుంది. కొత్త పరీక్షలు చేయాల్సి వస్తే ఆ వివరాలను ఇందులో పొందుపరచాల్సి ఉంటుంది. "పౌరులు ఇక నుంచి ఒక క్లిక్‌తో హెల్త్ కేర్ సౌకర్యం పొందగలుగుతారు" అని పీఎంఓ ఆ ప్రకటనలో పేర్కొంది.

## మృతుల కుటుంబాలకు.. రూ. 5 లక్షల ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

వర్షపు నీటిని పంపింగ్ చేసి తొలగించే పనులు ముమ్మరంగా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. సహాయ శిబిరాల నుంచి బాధితులు వెళ్లేటప్పుడు కుటుంబానికి రూ.1000 చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని ఆదేశించారు.తాగునీటి వనరులు వర్షపు నీరు కారణంగా కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించాలని సూచించారు. జనరేటర్లతో వాటర్ స్కీంలు నిర్వహించాలని, పంట దెబ్బతిన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ఎన్యుమరేషన్ చేయాలన్నారు. నష్టం అంచనాలు వెంటనే సిద్ధంచేసి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్యుమరేషన్ చేసేటప్పుడు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు.ఒడిశాలో కూడా బాగా వర్షాలు కురుస్తున్నందున, అకస్మాత్తుగా వర్షాలు వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. వంధార, నాగావళి నదీ తీర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట వారిని సహాయ శిబిరాలకు తరలించాలని, రిజర్వాయర్లలో నీటిమట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. నీటిని విడుదల చేయాలన్నారు. ఈ సమీక్షలో విజయనగరం నుంచి సమీక్షలో మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖ నుంచి మంత్రి అవంతి శ్రీనివాస్, విపత్తు నిర్వహణ కమిషనర్ కన్నబాబు, శ్రీకాకుళం నుంచి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు.

# పట్టాభి! నోరు అదుపులో పెట్టుకో!

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్27:పట్టాభి నోరు అదుపులో పెట్టుకోవాలని వైయస్సార్ సిపి నాయకులపై అవాకులు చెవాకులు పేలితే నీ చరిత్ర బయటకు లాగుతామని విజయవాడ వైయస్సార్ సిపి నగర అధ్యక్షులు బొప్పన భవన కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో వైయస్సార్ సిపి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు బొప్పన భవన కుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజలనందరిని ఆదరించే సామినేని కుటుంబ సభ్యులపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ఇంకోకసారి ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లాలో గంజాయి దొరికితే రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కుటుంబానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. సీఎంవో కార్యాలయం నుంచి తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఫోన్లు చేయించారని ఇలా రకరకాలుగా సోషల్ మీడియాలో కథనాలను వండి వారుస్తూ ఉదయభాను కుటుంబంపై బురదజల్లుతున్నారని అన్నారు. పిచ్చి కుక్క , టీడీపీ ఆఫీసులో నెల జీతగాడు , బుర్ర , బుద్ధిలేని పట్టాభిలాంటి వాళ్ళతో సామినేని ఉదయభాను కుటుంబంపైనా విమర్శలు చేయించడం చంద్రబాబుకు తగదు . ధైర్యం ఉంటే నిరూపించండి ఏ విచారణకు అయినా సిద్ధమని నార్కో అనాల్సిస్ పరీక్షకు అయినా , ఫ్లోరెన్సిక్ ల్యాబ్ కు అయినా వస్తామని నిన్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రెస్ మీట్ లో సవాల్ విసిరారని చంద్రబాబు , భువనేశ్వరి , లోకేష్ , బ్రహ్మణిలను కూడా రమ్మనండి వారికి నార్కో ఎనాలిస్ పరిక్షక వాళ్ళు సిద్దమా అని ప్రశ్నించారు. ఒక అబద్ధాన్ని నిజం అని చెప్పించడానికి ఎందుకింతలా టీడీపీ నేతలు దిగజారిపోయారని ప్రజా క్షేత్రంలో మూడుసార్లు గెలిచిన ఉదయభాను ఎదుగుదలను చూసి ఓర్వలేక , రాజకీయంగా ఎదుర్కోలేక ఆఖరికి వారి కుటుంబంపై కూడా నిందలు వేయడానికి సిగ్గు . దమ్ముా , ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం అని సవాలు విసిరారు. తెలంగాణలో ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు , ఫ్లోరెన్సిక్ ల్యాబ్ లో కూడా రుజువైనా ఈ రోజుకీ , అది తన గొంతు కాదని చెప్పలేకపోతున్నాడు . అటువంటి చంద్రబాబు నాయుడు , ఆయన తాబేదారులు సామినేని కుటుంబంపై గంజాయి అని , హెరాయిన్ అని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు , గతంలో హెరిటేజ్ వాహనాలలో మిల్క్ తో పాటు హెరాయిన్ , గంజాయి కూడా సరఫరా చేసింది ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలు ఛీ కొట్టినా , మిమ్మల్ని 23 సీట్లకు పరిమితం చేసి , ప్రతి ఎన్నికల్లో ఓడించారని వచ్చే ఏన్నికల్లో ఆ సీట్లు కూడా మిగలవని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎటువంటి అక్రమాలకు తావు ఉండదు . ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని పేదవాడి ఇంటి గుమ్మం వద్దకే అందిస్తున్నామని చెప్పారు. సామినేని కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,నందిగామ జడ్పిటిసి గాదెల వేంకటేశ్వరావు (బాబు),పెనుగంచిప్రోలు ఎంపిటిసి మార్కపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## యువతకు సాంకేతిక నైపుణ్యాలు

విజయవాడ , ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 27 :యువతకు సాంకేతిక ఆంధ్రప్ర నైపుణ్యాలు మెరుగు పర్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మైక్రోసాఫ్ట్ లను ఫ్యూచర్ రెడీ టేలెంట్ ప్రోగ్రామ్ అవిష్కరించిందని మైక్రోసాఫ్ట్ ఇండియా ఇంఛార్జి అధ్యక్షులు ఎ . మహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు . ఫ్యూచర్ రెడీ టాలెంట్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ 1.5 లక్షల మంది విద్యార్థులు డైటా అల్ క్లౌడ్ కంప్యూటింగ్ నైపుణ్యం సాదించడం వారి రెండవ సంవత్సరం ఉన్నత విద్యార్థుల కోసం ఒక సహకార ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ 2022 నుంచి 2024 మధ్య లో చేరే విద్యార్థులను ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించిందన్నారు . ఆల్ షన్ ఏఐసిటిఇ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ఒక ఘన నాస్కామ్ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ డటెక్నాలజీ , డిజిటల్ స్కిల్లింగ్ మైక్రోసాఫ్ట్ అందిస్తుందన్నారు . సంపూర్ణ నైపుణ్యాల వేదిక ప్రతిభను అవకాశానికి అనుసంధా నిస్తుంది . ఫ్యూచర్ రెడీ టాలెంట్ ప్రోగ్రామ్ అభ్యాసకుడిని కేంద్రంగా ఉంచి రూపొందించబడింది నూతన ఆవిష్కరణలు.

# భారత దేశములోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలలో,ఒకటిగా గుర్తింపుపొందిన చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్

చీరాల(ఒంగోలు)సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: : భారత దేశవ్యాప్త ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలలో, ఒకటిగా గుర్తింపుపొందిన, చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ గ్రోత్ అండ్ రీసెర్చ్,(సి.ఇ.జి.ఆర్.)న్యూఢిల్లి వారిచే, ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజినీరింగ్ కళాశాలలలో 2021 సం.నకు గాను, బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలగా ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ గ్రోత్ అండ్ రీసెర్చ్, న్యూడిల్లి విద్యా సంస్థలలో నూతన అవిష్కరణలు, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య, ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుతాం, విద్యార్థులకు విద్యను అందజేసే విద్యాసంస్థలను ఎంపిక చేసి, వాటికి అవార్డులను ప్రధానం చేస్తుంది. ఈ సం. సెప్టెంబర్ 7వ తారీఖున జరిగిన రాష్ట్రీయ శిక్షా గౌరవ్ పురస్కార్ కార్యక్రమములో, బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాల అవార్డును సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలకు అందజేసినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డా. మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ అవార్డును కళాశాల సాదించటం, ఎంతో గర్వకారణముగా ఉందని తెలియజేశారు. ఈ అవార్డు కళాశాల కిరీటములో మరో కలికితురాయి కాగలదని తెలిపారు.

- కళాశాల కిరీటములో మరో కలికితురాయి

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల 2001లో స్థాపించబడి, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లి వారి గుర్తింపు మరియు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటి, కాకినాడ వారి శాశ్వతగుర్తింపు,నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎక్రిడిటేషన్ వారిచే 3 సార్లు గుర్తింపు, నాక్ వారిచే 2 సార్లు 'ఎ' గ్రేడ్ గుర్తింపు, యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ వారిచే 2 (యఫ్) మరియు 12(బి) ద్వారా గుర్తింపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ద్వారా 'ఎ' గ్రేడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్ ద్వారా శాశ్వత గుర్తింపు, టైమ్స్ ఆఫ్ ఇండియా, సి.ఇ.జి.ఆర్.సంస్థల సర్వేద్వారా, భారత దేశములోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు.


- అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా రు.25 కోట్ల ఖర్చుతో, 6 ఆధునిక ల్యాబోరేటరీలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా, సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్ ను కళాశాలలో ఏర్పాటు చేయుటమైనది. అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా రు.25 కోట్ల ఖర్చుతో, 6 ల్యాబరేటరీలు కళాశాలలో ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ చీరాల, గ్రామీణ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన, ఇంజనీరింగ్ విద్యను అందజేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు విద్యను అందజేయుటలో, అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ, బి.టెక్ నందు 9 స్పెషలైజేషన్స్ (సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, మరియు డేటా సైన్స్ కోర్సులను విద్యార్థులకు అందజేస్తున్నది.







- యం.బి.ఎ, యం.సి.ఎ.,యం.టెక్ వంటి ఉన్నత విద్యా కోర్సులు

యం.బి.ఎ, యం.సి.ఎ.,యం.టెక్ వంటి ఉన్నత విద్యాకోర్సులను విద్యార్థులకు కూడా అందజేస్తున్నట్లు తెలియజేశారు. అన్ని బ్రాంచీలవారికి ఉన్నత విద్యార్హతలతో కూడిన అధ్యాపక బృందం, ఉన్నత ప్రమాణాలతో - కూడిన అత్యంత ఆధునిక ల్యాబోరేటరీలను విద్యార్థులకు అందజేయుటము జరగినదని తెలిపారు. ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవటం ద్వారా విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. కళాశాలలో జాతీయ మరియు అంతర్జాయ సదస్సులను నిర్వహించటం ద్వారా, విద్యార్థులకు పరిశ్రమలలోని ఆధునిక టెక్నాలజీలపై, సరియైన అవగాహన పెంపొందించుకొన టానికి తోడ్పడుతుందని తెలిపారు.

- ప్రతిభావంతులైన విద్యార్థులకు, స్కాలర్షిప్‌లను ఇచ్చి ప్రోత్సహిస్తున్నకళాశాలయాజమాన్యము

ప్రతిభావంతులైన విద్యార్థులకు, కళాశాలయాజమాన్యము స్కాలర్షిప్‌లను ఇచ్చి ప్రోత్సహిస్తున్నదని, కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలోని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్, కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ ద్వారా, విద్యార్థులకు సరియైన కెరియర్‌ను ఎంచుకోవటంలో సహాయ పడుతుంది మరియు సరియైన ప్రణాళిక ద్వారా మాక్ ఇంటర్వ్యూలు, గ్రూప్ డిస్కషన్స్.. కమ్యూనికేషన్ స్కిల్ ప్రజెంటేషన్ స్కిల్స్, కెరియర్ ప్లానింగ్ వంటి విషయాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ గ్రోత్ అండ్ రీసెర్చ్, న్యూఢిల్లి ద్వారా 2021 సం.నకు బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలగా అవార్డును పొందిన సందర్భముగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు, కళాశాల మేనేజ్ మెంట్‌కు అభినందనలు తెలియజేశారు.

# ప్రజా కంటక ప్రభుత్వంగా మిగిలిపోనున్న బిజెపి: భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు

**డా. యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక బాయినేని నాగేంద్ర ప్రసాద్, గౌతమ్ బుద్ధా కార్మిక సమాఖ్య**

కరోనా మహమ్మారి సమయంలో భారత ఆర్థిక రంగం కుదేలయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్తులు ద్వారా నిధులు సేకరించేందుకు దుర్మార్గమైన ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం సిద్ధపడింది. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా ఆస్తుల ప్రైవేటీకరణ లేదా విక్రయాలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన ''నిర్మాణాత్మక ఒప్పంద భాగస్వామ్య'' పథకం. నీతి ఆయోగ్ మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖలను సంప్రదించిన తర్వాతనే ఎన్‌ఎంపీ రెండు-వాల్యూమ్ల వ్యూహాత్మక ప్రణాళికలను రూపొందించింది. ఎన్ఎమ్పీ పథకాన్ని కేంద్ర బడ్జెట్ 2021-22లోని 'అసెట్ మోనటైజేషన్' ఆదేశం కింద రూపొందించారు. నిధుల సమీకరణకు కీలకమైన మార్గంగా గుర్తించే ఈ పథకం ద్వారా బ్రౌన్‌ఫీల్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్మానిటైజేషన్ పైప్‌లైన్‌ను రెడీ చేస్తుంది. ఇప్పటికే నిర్మించిన.. లీజుకు తీసుకున్న.... లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయబడిన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి లక్ష్యంగా పెట్టుకున్న ప్రాజెక్టులనే బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు అంటారు. ప్రజలు, ప్రజా సంఘాలు, భావస్వరూప్యత ఉన్న అన్ని పార్టీలు కేంద్రం ప్రవేశపెట్టిన ఇలాంటి ప్రజా కంటక బిల్లులను తిప్పికొట్టాలి. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి వాటిని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం వలన పేద మధ్య తరగతి ప్రజల జీవనం ఛిద్రం అయ్యే ప్రమాదం ఉంది. గత తొమ్మిది నెలలుగా కేంద్రం ప్రవేశ పెట్టిన వ్యవసాయ బిల్లులపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై చర్చలకు పిలిచి ఆందోళనను విరమింప చేయకుండా తీవ్రమైన దాష్టికానికి వడిగొడుతుంది. రాష్ట్రల ముఖ్యమంత్రులను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తూ



లొంగదీసుకుంది. ఈ వ్యవసాయ బిల్లులపై పంజాబ్,హర్యానా,ఉత్తరప్రదేశ్,రాష్ట్రాల రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యవస్తోంది. ఈ బిల్లు లు చట్టరూపం దాల్చి అమలులోకి వస్తే... ఇక కార్పోరేట్ కంపెనీల దయ దాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి తలెత్తుందని రైతులు వాపోతున్నారు. ప్రైవేట్ కంపెనీలు నిర్ణయించే ధరలకు పంటలు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. అదే జరిగితే కనీస మద్దతు ధర కూడా దక్కదని వాపోతున్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకే పంటను అమ్ముకుంటే.. మార్కెట్ యార్డులు నామమాత్రంగా మిగిలిపోతాయని, ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన డబ్బు కూడా రాదని వాపోతున్నారు.

## భారీ వర్షాలు తో అధికారులను అప్రమత్తం చేస్తున్న ఆర్డీవో ఖాజావలి



బంటుమిల్లి (పెడన) సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: బంగాళాఖాతంలో అల్పపీడన కారణం రాగల మూడు రోజులు భారీ నుండి అతి భారీగా వర్షాలు తో కూడిన గాలు లు వీచే అవకాశం ఉన్నందున అధికారులను మచిలీపట్నం ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి ఆదేశించారు డివిజన్ లోని పలు డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు అన్ని మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందికి వి ధులు కేటాయించాలని అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షితమైన ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అనంతరం వారికి కావలసిన సౌకర్యాలను సమకూర్చ లీ అన్నారు సహాయ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు వరద పరిస్థితిని పరిశీలించి తాసిల్దార్ ల ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాము కాటుకు మందును అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు ముఖ్యంగా మత్స్యకారులు ఈ మూడు రోజులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆర్డిఓ ఖాజావల తెలియజేశారు.

## తుఫాన్‌పై అధికారులు, ఎస్పీలతో సిఎం వీడియో కాన్ఫరెన్స్



ఏలూరు, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: గులాబ్ తుపాను ప్రభావిత ప్రాంతాలపై అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తుఫాను కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున తక్షణ పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. బాధిత ప్రాంతాల్లో మానవతా దృక్పథంతో ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన అన్ని చోట్ల సహాయక శిబిరాలను తెరవాలని, ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు రూ. వెయ్యి చొప్పున, సహాయక శిబిరాల నుంచి బాధితులు వెళ్లేటప్పుడు కుటుంబానికి రూ. వెయ్యి చొప్పున ఆర్థిక సాయం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టం అంచనా వేసి రైతులు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. ఈ విడియో కాన్ఫెరెన్సు లో కలెక్టర్ కార్యాలయం నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో గత రాత్రి నుండి వర్షాలు కురుస్తున్నాయని , 95.8 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. ప్రస్తుత వర్షాలు కురుస్తున్నయని , అన్ని శాఖల అధికారులను ముఖ్యంగా రెవెన్యూ, ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులను అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి కి కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోఏలూరు కలెక్టర్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్( రెవెన్యూ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,డి ఆర్ ఓ , వి .డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు ...

## నకరికల్లు లో ప్రజా సంఘాలు, వామపక్షాలు, కుల సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతం

నరసరావుపేట, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక పాలనకు నిరసనగా ప్రజా సంఘాలు, వామపక్షాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో నకరికల్లు లో సోమవారం చేపట్టిన నిరసన బంద్ కార్యక్రమం విజయవంతమైంది . ఢిల్లీలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని గత 300 రోజులుగా దీక్ష చేపడుతున్న రైతులకు మద్దతుగా, పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా, నిత్యావసరాల పెంపుకు నిరసనగా , రైల్వే, విశాఖ ఉక్కు తదితర కేంద్ర ప్రభుత్వం సంస్థలు కార్పొరేట్ కు అమ్మకాలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. ముందుగా నకరికల్లు లోని స్టేట్ బ్యాంకు వద్ద నుంచి ర్యాలీగా వెళ్లి బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు , దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేయించారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అద్దంకి నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారిపై బైఠాయించి వాహన రాకపోకలను అడ్డుకొని రాస్తారోకో నిర్వహించారు. కేంద్రం తన వైఖరిని మార్చుకుని రైతులు ప్రజలు వామపక్షాలు ప్రజా సంఘాలు కుల సంఘాలు చేస్తున్న డిమాండ్లను ఒప్పుకోకుంటే ఉద్యమాలు మరింత తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈవూరి లక్ష్మారెడ్డి , నకరికల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్కా చిన్న గురులు, పిడిఎ%శీ% జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మాల మహానాడు గుంటూరు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్




గోదా బాల, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నకరికల్లు మండలం కమ్యూనికేట్ గుత్తికొండ చిన్న సైదా, మదార్ వలి, ఈసూబ్, కౌలు రైతు సంఘం నాయకులు ఈవూరి అప్పి రెడ్డి, గాడిడమల్ల పిచ్చారావు, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు చీకటి రమేష్ , ఎంసిపిఐయు గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె కుమారి, రజక సంఘం నాయకుడు చట్టు కొండలరావు, ప్రజానాట్య మండలి నాయకులు కొండ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ జయప్రదం

సామర్లకోట, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణకు, రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకులు దేశవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపు సామర్లకోట పట్టణంలో విజయవంతం అయ్యింది. సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల నాయకులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు ఎలిశెట్టి రాందాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ బీజేపీ పేద ప్రజల పొట్టకొట్టి కార్పొరేట్ లకు కట్టబెడుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిటినీ అమ్మేయడమే లక్ష్యంగా మానిటైజేషన్ పైప్ లైన్ తీసుకు వచ్చిందని విశాఖ ఉక్కు అమ్మకానికి పెట్టిందని, రైల్వే, విమానాలు, పోర్టులు, రోడ్లు అమ్మకానికి పెట్టిందని, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల్లో పెట్టడానికి 3 నల్ల చట్టాలను తీసుకొచ్చిందని పేద ప్రజల వద్ద 7 సం. కాలం లో 30 లక్షల కోట్లు పెట్రోల్ పై పన్నులు వసూలు చేసిందని, గత సం. కార్పొరేట్ శక్తులు 13 లక్షల కోట్లు ఆస్తులు పెంచుకొన్నారని అంబానీ గంటకు 90 కోట్లు సంపాదిస్తున్నా డని, ఒక కార్మికుడు సంపాదించ డానికి 10 వేల సం. పడుతుందని చెప్పారు. పట్టణంలో ఉన్న అన్ని ఆఫీసులు బ్యాంకులు బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాద రావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పెదిరెడ్ల సత్యనారాయణ, సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు బర్ల గోపాల్, టి.నాగమణి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ప్రకృతి ఈశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పెనుపోతుల సత్తిబాబు, హమాలిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాళం సత్యనారా యణ, నారపాటి వీర అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండల రావు, అంగన్వాడీ అర్బన్ కార్యదర్శి ఎ. అమలావతి, రూరల్ అధ్యక్షురాలు వి.ఏస్తేర్ రాణి, ఐద్వా కార్యదర్శి కె.వరలక్ష్మి, దుప్పట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కరణం శ్రీనివాసరావు, కరణం సత్యనారాయణ, నాయకులు నరవ సురేష్, బాలం సత్తిబాబు, ఐటీ.వీరబాబు, యువరాజు, బాలం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దిశ యాప్ తో మహిళలకు ధైర్యం: ఎస్సై శ్రీహరి

నరసరావుపేట, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: తాము ఆపదలో ఉన్నామని దిశా యాప్ ద్వారా నరసరావుపేట రూరల్ పోలీసులను ఆశ్రయించిన ఇద్దరు యువతులు....ది.26.09.2021 తేదీ సాయంత్రం 5:30 గంటల సమయములో నరసరావుపేట నుండి రొంపిచర్ల వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువతులు. తమ ద్విచక్ర వాహనం టైర్ పంచర్ అవడముతో వాహనముతో నడుచుకుంటూ వెళుతున్న యువతులు.ఆ యువతులను చూసి,వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు ఆకతాయిలు తమను రక్షించుకునేందుకు ఏమి చెయ్యాలో పాలుపోని సమయములో యువతులకు దిక్సూచీ అయిన దిశా యాప్. ద్వారా పోలీసులకు సమాచారం అందించింది సత్వర సహాయానికై దిశా యాప్ ద్వారా పోలీసులను ఆశ్రయించిన యువతులు. సమాచారాన్ని అందుకున్న వెంటనే (8 నిముషాలలో) ఘటనా స్థలానికి చేరుకుని యువతులను రక్షించి,వారికి భరోసా ఇచ్చిన నరసరావుపేట రూరల్ ఎస్సై శ్రీ హరి యువతులు ఇచ్చిన సమాచారం ద్వారా ఆకతాయిలను అదుపులోకి తీసుకుని,తదుపరి చర్యలకై పోలీస్ స్టేషనుకు తరలించిన పోలీసులు. వెంటనే స్పందించి ఆపదలో ఉన్న యువతులను రక్షించిన ఎస్సై



శ్రీహరిని,వారి సిబ్బందిని అభినందించిన గుంటూరు రూరల్ ఎస్పీ శ్రీ విశాల్ గున్ని. మహిళ భద్రత మరియు సంరక్షణ కొరకు రూపొందించిన దిశా యాప్ ను అందరూ తమ ఫోన్లలో ఇన్స్టాల్ (%ఱఅర్ఖశ్రీశ్రీ%) చేసుకుని, ఆపద సమయాలల్లో రక్షణ పొందండని రూరల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎస్పీ.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 28, సెప్టెంబరు 2021

# టీకాల రికార్డు రాజకీయమేనా..?

సెప్టెంబర్ 17న ఒకే రోజు దేశంలో రెండున్నర కోట్లమందికి టీకాలు వేయడం ద్వారా కోవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రక్రియ పతాక స్థాయికి చేరింది. గత ఎనిమిది నెలలకాలంలో ఒకే రోజు అత్యధిక సంఖ్యాక ప్రజలకు వ్యాక్సిన్ వేయడంలో ఇది సరికొత్త రికార్డు. ఈ రికార్డు ప్రదర్శన కూడా రాజకీయ వివాదాలకు దారితీసింది. పైగా ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీల ప్రాతిపదికన వ్యాక్సినేషన్ పంపిణీలో వ్యత్యాసాలు పాటిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. బీజేపీ పాలనలో ఉన్న చాలా రాష్ట్రాలు చెప్పుకోదగిన రీతిలో వ్యాక్సినేషన్‌ని అమలు చేస్తుంటే ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఈ అంకెలలో వెనుకబడిపోయాయి. ప్రధాని మోదీ తన పుట్టిన రోజును తరచుగా జరుపుకుంటూ వస్తే భారత్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసుకుంటుందని కాంగ్రెస్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. గతవారం భారత్‌లో రెండు పరిణామాలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. ఒకటి సెన్సెక్స్ 60,000 సూచిని తాకడం, కోవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రక్రియ ఒక్కసారిగా పుంజుకోవడం. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ ఉద్దీపన చర్యల ఫలితంగా స్టాక్ మార్కెట్ రెక్కలు విప్పుకోగా, ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను గత రికార్డులనూ బద్దలుగొట్టేలా అమలుపర్చారు. గతంలో ఒకే రోజు కోటిమంది ప్రజలకు కోవిడ్-19 వ్యాక్సిన్ వేసిన చరిత్ర ఉండగా సెప్టెంబర్ 17న ఒకే రోజు 2.5 కోట్లమందికి వ్యాక్సిన్ వేసి దిగ్భ్రాంతి కలిగించారు. ఈ సంవత్సరం జనవరిలో వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యాక, దేశంలో వ్యాక్సిన్ రూపొందిస్తున్న రెండు సంస్థల నుంచి సరఫరా విషయంలో సమస్యలు తలెత్తడం, దేశంలోని వయోజనులందరికీ రెండు డోసులు వేయడంలో ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ఈ ఒక రోజు అధిక వ్యాక్సిన్ రికార్డును సాధించడం మామూలు విషయం కాదు. ప్రపంచంలోనే అత్యంత అధికంగా వ్యాక్సినేషన్ చేపట్టిన దేశాల్లో భారత్ ఒకటి. ఇటీవలి కాలంలో చైనాను మినహాయిస్తే, సెప్టెంబర్ 17న ఒకేరోజున రెండున్నర కోట్లమందికి వ్యాక్సిన్ వేయడం కోవిడ్ కాలంలో ప్రజారోగ్యం సాధించిన గొప్ప విజయం. కోవిడ్-19 వ్యాక్సిన్ అభివృద్ధి 18 నెలల క్రితం ప్రారంభమైన తర్వాత భారత్ ఇంత గొప్ప ఫీట్ సాధించడం విశేషమనే చెప్పాలి. అయితే కరోనా మహమ్మారి సమయంలో ప్రతిదీ వివాదాస్పదమైనట్లే వ్యాక్సినేషన్ విషయంలో సాధించిన ఈ రికార్డు ప్రదర్శన కూడా రాజకీయ వివాదాలకు దారితీసింది. వ్యాక్సిన్ సిరంజిని పోలిన ఒక భారీ కేక్‌ని భోపాల్‌లో కట్ చేశారు. ఆ రోజంతా అనేక వ్యాక్సిన్ సెంటర్లలో స్వీట్లు పంచారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన పుట్టిన రోజును తరచుగా జరుపుకొంటే భారత్ తన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. అయితే ప్రధాని కూడా దీనికి దీటుగా స్పందిస్తూ దేశంలో రికార్డు స్థాయిలో వ్యాక్సినేషన్ జరిగినందుకు తన ప్రత్యర్థులకు జ్వరం వచ్చినట్లుందని చెణికారు. ఈ రాజకీయ కుమ్ములాటలో వ్యాక్సినేషన్‌కి సంబంధించిన సీరియస్ సమస్యలన్నీ పక్కకుపోయాయి. కోవిడ్-19కి వ్యతిరేకంగా మొత్తం జనాభాకు నిరోధక శక్తిని అందించే లక్ష్యంలో భాగంగా వ్యాక్సినేషన్ సంఖ్య పెరిగితే దాన్ని కచ్చితంగా ఆహ్వానించాల్సిందే. వ్యాక్సినేషన్ లక్ష్యం ప్రధానమైనది కాబట్టి ఈ ప్రక్రియ మొత్తంలో రికార్డుల స్థాపన, వెనుకపట్టు పట్టడం అనేవి మొత్తం ప్రక్రియలో భాగంగానే ఉంటాయి. సాధారణంగా, వ్యాక్సినేషన్ సంఖ్య పెరగడం అనేది వ్యాక్సిన్ డోసుల సరఫరా, ఆరోగ్యవ్యవస్థ సన్నద్ధత వంటి పలు కారణాలతో జరుగుతుంటుంది. వ్యాక్సిన్ సరఫరా ఇప్పుడు మెరుగుపడుతోంది కాబట్టే వ్యాక్సిన్ నంబర్ల పెరుగుదలలో అది ప్రతిఫలించడం సహజం. అయితే వ్యాక్సినేషన్ పెరుగుదల ఆకస్మికంగా జరిగేది కాదు. కొన్ని రాష్ట్రాల్లో సెప్టెంబర్ 17 తరహా వ్యాక్సినేషన్ రికార్డులు దాదాపు 15 సార్లు సంభవించాయి. అయితే వ్యాక్సిన్ సరఫరాలో అనూహ్య పెరుగుదల లేనప్పటికీ ఒక రోజులో రెండున్నర కోట్లమందికి టీకాలు వేయడం అనేది వ్యూహాత్మక ఎత్తుగడతోనే సాధ్యమైనట్లు కనిపిస్తోంది. సెప్టెంబర్ 17 తరహా రికార్డు స్థాయి వ్యాక్సినేషన్‌లను నమోదు చేసిన రాష్ట్రాలు అంతకుముందు కానీ, ఆ తర్వాతి రోజుల్లో కానీ చాలా తక్కువ డోసులు వేసినట్లుగా తేటతెల్లమైంది. దేశంలో అద్భుతం జరిగి వ్యాక్సిన్ ఉత్పత్తి అమాంతంగా పెరిగినందున భారీ స్థాయిలో సరఫరా సాధ్యమై సెప్టెంబర్ రికార్డు సాధ్యమై ఉండాలి. లేదా కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు సెప్టెంబర్ 17 రికార్డు సాధించే లక్ష్యం కోసం గానూ వ్యాక్సిన్ డోసులను భారీ సంఖ్యలో నిల్వ చేసుకోవాలని ముందుగానే కేంద్రం సూచించి ఉండాలి. అధికారంలో ఉన్న పార్టీలను బట్టి వ్యాక్సినేషన్ లో తీవ్ర వ్యత్యాసాలు చోటు చేసుకున్నాయి. ఇది అనుమానాలు రేగడానికి మరొక కారణమైంది. చాలావరకు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గణనీయంగా వ్యాక్సినేషన్ జరగగా, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు వెనుకబడిపోయాయి. ఆయా రాష్ట్రాలకు వ్యాక్సిన్ కేటాయింపు జరిపేది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖే కాబట్టి అధికారంలో ఉన్న ఒక ప్రత్యేక పార్టీ పట్ల పక్షపాతం చూపటం జరిగిందా అనే విషయమై అది వివరించాల్సిన అవసరం వచ్చి పడింది. ప్రధాని మాత్రం పర్యాటక రంగానికి ఆర్థిక ఉద్దీపనతో వ్యాక్సినేషన్ డ్రైవ్‌ని అనుసంధానిస్తున్నట్లు సెప్టెంబర్ 18న సూచించారు. హిమాచల్‌ప్రదేశ్, గోవా అర్హులైన వయోజనులందరికీ తొలి డోసులు పూర్తి చేయడానికి కారణం ఇదే. ఈ రెండు రాష్ట్రాలూ తమ పర్యాటక ప్రదేశాలకు ఇప్పటికే తలుపులు తెరిచేశాయి. సిక్కిం, అండమాన్-నికోబార్, కేరళ, లదాఖ్, ఉత్తరాఖండ్ వంటి ఇతర పర్యాటక ప్రముఖ రాష్ట్రాలు కూడా వ్యాక్సినేషన్ విషయంలో ఏమంత వెనుకబడి లేవని ప్రధాని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాధాన్యతపై మొదట్లో పెద్దగా ఎవరూ మాట్లాడకపోవడానికి కారణం అప్పట్లో ఈ విషయంలో రాజకీయాలు తలదూర్చకపోవడమేనని ప్రధాని ఎత్తిపొడిచారు. వ్యాక్సిన్ల లభ్యత, ప్రజారోగ్యం కోసం వ్యాక్సిన్ ప్రాధాన్యతను నిర్ణయించడానికి బదులుగా కేంద్రప్రభుత్వం మరొక వర్గీకరణను ఎంచుకుంటోందని ప్రధాని ప్రకటనే తేటతెల్లం చేస్తోంది. వ్యాక్సిన్ల సరఫరాని నిర్ణయించేది ఒక రాష్ట్రానికి ఉన్న పర్యాటక సామర్థ్యమే అయినట్లయితే, దేశీయంగానూ, విదేశీయులకు కూడా అత్యంత పెద్ద పర్యాటక ఆకర్షణగా ఉంటున్న కేరళ, రాజస్తాన్ రాష్ట్రాలకే వ్యాక్సినేషన్ ప్రక్రియలో ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాలకు కూడా వ్యాక్సినేషన్ ప్రాథమ్యతను కల్పిస్తారా అని మనకైతే తెలీదు. గతవారం రికార్డు స్థాయిలో వ్యాక్సినేషన్, ఒకేరోజులో అంత పెద్ద రికార్డు చోటు చేసుకోవడంపై పుకార్లు అనేవి ప్రభుత్వ వ్యాక్సినేషన్ విధానంలో అనూహ్య మార్పుపై తమదైన ప్రభావం వేశాయి. పోలియో, చిన్న పిల్లలకు వ్యాక్సిన్ సమయంలో జాతీయ రోగనిరోధకతా రోజులు వంటివాటిని ప్రకటించి ప్రచారోద్యమం లాగా చేసి ఉంటే కోవిడ్-19 వ్యాక్సినేషన్ కూడా మరింతగా విజయవంతమై ఉండేదని నిపుణుల కమిటీ అభిప్రాయపడుతుంటే దానికి తగిన నిర్దిష్ట ప్రణాళికతో అది ముందుకు రావల్సి ఉంది. గత వారం సంభవించినట్లుగా వ్యాక్సినేషన్ కోసం రాజకీయ కార్యకర్తలు ప్రజలను సమీకరించడానికి అనుమతించడం సానుకూలమైన విషయమని ఆరోగ్య సంస్థలు భావిస్తే దానిపట్ల స్పష్టత అవసరం. వ్యాక్సినేషన్ కోసం ప్రజలను సమీకరించడానికి ప్రత్యేక ఇమ్యునైజేషన్ రోజుల్నీ, వారాలనూ నిర్దేశించుకుంటే అవి మరింత సహాయకారిగా ఉంటాయి. అలాంటి సంఘటిత కార్యక్రమాలను ముందస్తు సన్నద్ధతతో ఆరోగ్య వ్యవస్థ అమలు చేయగలదు కూడా! ఇలాంటి ప్రత్యేక దినాల్లో ఆరోగ్య వ్యవస్థ గతంలోనే గొప్ప ఫలితాలను సృష్టించింది. ముఖ్యంగా చిన్నపిల్లలకు వ్యాక్సిన్ విషయంలో భారత్ ప్రపంచాన్నే ఆకట్టుకుంది.



## కవిత్వానికే దిక్సూచి

# ‘గుర్రం జాషువా’

**(నేడు మహాకవి,నవయుగ కవి, కవి చక్రవర్తి ,కవి కోకిల కవితా విశారద, కళా ప్రపూర్ణ,పద్మభూషణ్ ‘గుర్రం జాషువా ‘ 126 జయంతి సందర్భంగా.)**

ప్రణయ కవిత్వం వీరవిహారం చేస్తున్న కాలంలో
ఆకాశంలో వెన్నెలపై
విరహా కవిత్వం రస కవిత్వం రాసుకుంటూ
శభాష్ శభాష్ అంటూ
కవిత్వాన్ని వారే పొగుడుకుంటూ
సంబరాలు జరుపుకుంటున్నప్పుడు
కవిత్వానికి దళితబతుకుల్ని చూపించిన కవి
గుడిశేల బతుకుల ఆకలి కేకల కవిత్వమై
కులం నాల్గుపడగల విషం చిమ్ముతున్నప్పుడు
కులకోరలు పీకే కవిత్వమే రాసాడు

‘గబ్బిలమై ‘దళితబతుకుల కావ్యామై
డప్పుల దరువు మోగించాడు
కవులకు కనువిప్పు కలిగేలా
‘శారద’లు లేచిపోయేలా
కవిత్వ తుఫానై చేలారేగాడు
కవుల కవిత్వ తూకం వేసి
కవిత్వం చదివితే
ఛీ ఛీ సరస్వతి అంటు పడిందని
అంటరాని కన్నీటి బోట్ల సలసల కాగే
కన్నీరు కవితలే రాసాడు ‘ జాషువా ‘

అడుగడుగునా అవమానాలు ఎదురిస్తూ
దళితకవిత్వానికే దిక్సూచిలా
కవి కోకిలాల కవితలు రాసాడు ‘గుర్రం జాషువా’.

# ‘బకాయిలను ఎగ్గొట్టేందుకు సరికొత్త దారి’




బ్యాంకుల ముఖ్యంగా ప్రభుత్వ బ్యాంకుల పద్దుల పుస్తకాలను ‘ప్రక్షాళన’ చేయడానికి మోడీ ప్రభుత్వం మరో ప్రణాళికను రచించింది. రూ. 2 లక్షల కోట్ల రుణాలను పారు బకాయిలుగా పేర్కొంటూ బ్యాంకులు వాటిని వదిలించుకోవడంలో సాయపడుతోంది. ఇందుకోసం రెండు సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో మొదటిది, ‘నేషనల్ అసెట్ రీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్’ (ఎన్.ఎ.ఆర్.సి.ఎల్) లేదా వాడుక భాషలో చెప్పాలంటే ‘బ్యాడ్ బ్యాంక్’. ఈ బ్యాంకులకు చెందిన నిష్ఫలమైన ఆస్తులను (బ్యాడ్ అసెట్లు) స్వాధీనం చేసుకుంటుంది. ఇక రెండవది ఇండియన్ డెట్ రిజల్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఐడిఆర్‌సిఎల్). ఈ ఆస్తుల నిర్వహణా బాధ్యతలను చూస్తూ, బ్యాంకులకు బకాయి వున్న మొత్తాల్లో కొంతైనా రికవరీ చేసేందుకు గాను సాధ్యమైనంత మంచి ధరకు ఆ ఆస్తులను విక్రయించడానికి చూస్తుంది. ఈ సంస్థకు అవసరమైన నిపుణుల సాయం కూడా అందిస్తారు. పెద్ద మొత్తాలుగా వున్న పారుబకాయిల సమస్యను పరిష్కరించేందుకు ఇదొక వినూత్నమైన పద్ధతిగా ప్రభుత్వం తీసుకువచ్చింది. తన స్వంత విధానాలు సృష్టించిన సంక్షోభాన్ని చెరిపివేసేందుకు ప్రభుత్వం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

వాస్తవానికి బడా వ్యాపార సంస్థలకు పెద్ద మొత్తంలో అవాంఛనీయమైన బదిలీలు జరిపేందుకు ఒక సాధనంగా బ్యాంకింగ్ వ్యవస్థను ప్రభుత్వం ఉపయోగించుకుంటోంది. అందువల్ల భారతదేశంలో పారుబకాయిల సమస్య చాలా తీవ్రంగా వుంది. వీటిలో చాలా భాగం అనుకూలమైన కార్పొరేట్లకు పెద్ద మొత్తాల్లో ఇచ్చిన రుణాలే. వాటిని రుణ గ్రహీతలు తిరిగి చెల్లించరాదని భావిస్తారు. పైగా ఇలా రుణాలు చెల్లించలేకపోవడానికి ఊహించని రీతిలో నష్టాలు వచ్చాయంటూ బహిరంగంగా సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ చాలా కేసుల్లో, బ్యాంకులు చట్టబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు రాక నిస్సహాయంగా వుండిపోతే, మరోపక్క ప్రమోటర్లు మరింత సంపన్నులై తప్పించుకుంటున్నారనడానికి చాలా స్పష్టమైన సాక్ష్యాధారాలు వున్నాయి. రుణాలు చెల్లించలేకపోయిన కంపెనీల నుండి గానీ వారి ప్రమోటర్ల నుండి గానీ వారిచ్చిన హామీ పత్రాల ఆధారంగానే డబ్బును వసూలు చేసిన సందర్భాలు చాలా తక్కువ. ఆ ఆస్తులను కొనుగోలు చేసే వారు దొరకడంపైన లేదా వాటిని మొత్తంగా విక్రయించడంపైనే ఈ రికవరీ ఆధారపడి వుండడమనేది ఆందోళన కలిగించే అంశంగా వుంది. చాలా కేసుల్లో ఈ క్రమం స్తంభించిపోతోంది. మరికొన్ని కేసుల్లో చాలా సంవత్సరాలు పడుతోంది. ఒకవేళ విక్రయించినా నిరాశాజనకమైన రీతిలో చాలా తక్కువ మొత్తం వస్తోంది.

ఈ చెల్లింపుల అధ్యాయాన్ని ముగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కనిపిస్తోంది. మరింత పెద్ద నష్టాలను సూచించేలా, ఎంత ధర వస్తే అంతకే ఈ బ్యాడ్ అసెట్‌లను విక్రయించేందుకు బ్యాంకులను నెట్టివేయడానికే కొత్తగా బ్యాడ్ బ్యాంక్ వ్యవస్థ రూపొందించబడింది. మొదటి దశలో, రూ. 90 వేల కోట్ల వరకు గల చెడ్డ రుణాలను ఎన్.ఎ.ఆర్.సి.ఎల్ కి బదిలీ చేసినపుడు, నష్టాలు లెక్కించబడినందున బ్యాంకులు తమకు ఎంత వస్తే అంతే తీసుకోవడానికి సుముఖంగా వుంటాయి. ఆ తర్వాత, వ్యక్తిగత రుణాలను విక్రయించే రాయితీపై చర్చించాల్సి వుంటుంది. ఆ రాయితీ విలువలో 15 శాతాన్ని బ్యాంక్ నగదుగా పొందుతుంది. ఆస్తుల అమ్మకం పూర్తయిన తర్వాత మిగిలిన 85 శాతాన్ని సెక్యూరిటీ రసీదుల రూపంలో ఉపయోగించుకోవాల్సి వుంటుంది.

ఇక రెండవ దశలో, రూ. లక్ష కోట్లకు పైగా వున్నవాటిని విక్రయించేలా బ్యాంకులను ఒప్పించేందుకు ప్రభుత్వం ఒక హామీని ప్రతిపాదించింది. అదేంటంటే ముందుగా రుణాల మొత్తాలకు, వాస్తవంగా ఆస్తులను విక్రయించిన మొత్తాలకు మధ్యగల తేడాను భర్తీ చేస్తామన్నదే ఆ హామీ. ముందుగా చర్చించుకున్న రాయితీలను ప్రతిబింబించే ధరలకే సెక్యూరిటీ రసీదులను ఉపయోగించుకోవాల్సి వుంటుంది. స్పష్టంగా లేనటువంటి ఏవో కొన్ని గణాంకాలను ప్రాతిపదికగా చేసుకుని ఈ హామీ లేదా గ్యారంటీ కింద రూ. 30,600 కోట్ల మేరకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిజాయితీతో కూడినట్లయితే, బ్యాంకులు డిమాండ్ చేసి, మెరుగైన ధరను పొందగలుగుతాయి. తక్కువ మొత్తాల్లోనే నష్టపోతాయి. ఈ గ్యారంటీని దృష్టిలో పెట్టుకుంటే సెక్యూరిటీ రసీదులను పారు బకాయిలు కలిగిన చెడ్డ ఆస్తులుగా వ్యవహరించరాదు. వాటికి సదుపాయం కల్పించాల్సిన అవసరం లేదు కాబట్టి బ్యాంకులు పాక్షికంగా తాత్కాలిక పరిహారాన్ని పొందుతాయి. అయితే, రుణాల కోసం నిర్దేశించిన ధరను మార్కెట్ ధృవీకరించకపోతే ప్రభుత్వం ఇచ్చిన హామీలు లేదా గ్యారంటీలు అమల్లోకి వస్తాయి.

ఒకవేళ బ్యాంక్ నష్టాలను భరించినా తిరిగి పెట్టుబడులను కూడా సమకూర్చకపోతే, అప్పుడు అసలైన ప్రమాదం వుంటుంది. సామాన్యుడైన డిపాజిటర్ బడా వ్యాపార సంస్థలకు బదిలీ చేసిన మొత్తాల మేరకు నష్టాల భారాన్ని భరించాల్సి వుంటుంది. ఒకవేళ ప్రభుత్వం తన హామీల ద్వారా ఈ నష్టాలను భర్తీ చేసినట్లైతే, పన్ను చెల్లింపుదారుడు, సామాన్య పౌరుడు ఆ ప్రభుత్వ వ్యయం తాలుకూ ప్రయోజనాన్ని కోల్పోతారు.

మొత్తానికి, ఏ రకంగా చూసినా కూడా పారు బకాయిలు, వాటిని ఎదుర్కొనే పథకాలు...అన్నీ కూడా ఇతరులను పణంగా పెట్టి...కొద్ది కార్పొరేట్ సంస్థలకు సంపదను బదలాయింపు చేసే మార్గాలే తప్ప మరొకటి కాదు.

# తుఫాన్ సైతం లెక్కచేయకుండా విశాఖలో బంద్ జయప్రదం

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన బ్యూరో) :దేశాన్ని అమ్మకానికి పెట్టిన బిజెపి విధానాలను వ్యతిరేకంగా పోరాడి,దేశాన్ని రక్షించాలని సి. పి. ఐ నగర కార్యదర్శి ఎం. పైడి రాజు ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం బంద్ సందర్భంగా అల్లిపురం సీపీఐ కార్యాలయం నుండి నీలమ్మ వేపచెట్టు అల్లిపురం మార్కెట్ మీదగా ప్రదర్శన నిర్వహించి బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని డిస్కౌంట్ సేల్కు పెట్టిందన్నారు.స్టీల్, రైలు, రోడ్డు, విద్యుత్, పెట్రోలియం, గ్యాస్, టెలికాం, ఎయిర్ పోర్టులు, పోర్టులు, స్టేడియంలు, పరిశ్రమలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ అన్నింటినీ తగ్గింపు ధరకు అమ్మకానికి పెట్టి అత్త సొమ్ము అల్లుడు ధార పోసినట్లు దేశ ప్రజల ఆస్తిని బిజెపి తన కార్పొరేట్ మిత్రులకు అప్పగిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో, నిర్మాణంలో వీసమెత్తు పాత్ర లేని బిజెపి తెగనమ్మేసి దేశ ద్రోహానికి పాల్పడుతోందని విమర్శించారు. విశాఖను ధ్వంసం చేస్తున్న బిజెపి, తెలుగు జాతి మణిహారమైన విశాఖ స్టీల్ ప్లాంట్ను బిజెపి అమ్మకానికి పెట్టి, విశాఖపోర్టును అదానీకి కట్టబెట్టటానికి సిద్ధమయ్యిందన్నారు. నేవల్ డాక్యార్డు, రాంబిల్లి వద్ద నిర్మిస్తున్న ఎన్ఏఓబి, యుతర రక్షణ విభాగాలను కూడా రిలయన్స్ సంస్థకి ధారాదత్తం చేయబోతున్నారని హెచ్ఐసిఎల్, ఒఎన్జిసి, ఐఓసి వంటి ఆయిల్ కంపెనీలన్నింటిని గుండుగుత్తుగా అంబాని పరం చేస్తున్నారని తెలిపారు. షిప్యార్డు, బిహెచ్ఎల్, ఎయిర్పోర్టు వద్ద ఉన్న కంటైనర్ లాజిస్టిక్ సంస్థలను కూడా అమ్మాలని నిర్ణయించారని, బోగాపురం ఎయిర్ పోర్టును జిఎంఆర్కి కట్టబెట్టాలని చూస్తూ, త్వరలో ప్రభుత్వఎయిర్పోర్టు మూసేయ్యడానికి కుట్ర జరుగుతుందన్నారు. విశాఖ రైల్వే జోన్ నేటికి ఏర్పాటు చేయకపోగా ఉన్న వాల్తేరు డివిజన్ను రద్దుచేసి. విశాఖ మెట్రోరైలుకి నిధులివ్వకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదన్నారు., ఐఐఎం, గిరిజన యూనివర్సిటీలకు నిధులివ్వడం లేదు. కార్మిక చట్టాలను బలహీనం చేసి కోట్లాది మంది కార్మికులకు బిజెపి ద్రోహం చేసిందన్నారు. మొత్తం విశాఖను సర్వనాశనం చేసి, ప్రజలను పీక్కు తింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అప్పు అంతా కార్పొరేట్లకే బిజెపి అధికారంలోకి వచ్చిన ఏడేళ్ళలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి 30 లక్షల కోట్లు రూపాయిలు అదనంగా ప్రజల నుండి 1947 నుండి 2014 వరకు 52 లక్షలు కోట్లు దేశం అప్పు చేయగా మోడీ ప్రభుత్వం ఆ అప్పును 113 లక్షల కోట్లకు పెంచిందని,ఇది చాలక ప్రభుత్వ ఆస్తులు లక్షల కోట్లకు అమ్మి ఖర్చు చేసిందన్నారు. ఇపుడు రోజువారీ ఖర్చుల కోసం నాలుగేళ్లలో ఆరు లక్షల కోట్లకు దేశం ఆస్తులను లీజు పేరున 30 ఏళ్ల నుండి 99 ఏళ్ల వరకు కార్పొరేట్లుకు ఇచ్చేస్తున్నది. అమ్మడం, లీజుకు ఇవ్వడంలో విశాఖ స్టీలు ప్లాంటు కూడా మినహాయింపు కాదని బిజెపి తేల్చేసిందన్నారు. మూడు నల్ల వ్యవసాయక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ విమల నాయకులు జి కాసులరెడ్డి, చామన విశ్వేశ్వరరావు, ,ఎ దేముడమ్మ, నుకాలమ్మ, సీహెచ్ కాసుబాబు, శ్రీనివాసరావు, రాధాకృష్ణ, స్వామి, ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫనీంద్ర, నాగరాజు, బాబ్జి, బాలాజీ, ఎ ఐ వై ఎఫ్ జిల్లా నాయకుడు వి కన్నబాబు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఘంటా పద్మశ్రీ ప్రమాణ స్వీకారం

ఏలూరు, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు శాసనసభ్యులు శ్రీ కొఠారు అబ్బయ్యచౌదరిఏపి ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ కొఠారు రామచంద్రరావు ఆశీస్సులతో, భారీ మెజార్టీ విజయం సాధించి ప్రమాణస్వీకారం చేసిన ఏలూరు పెదపాడు మండలం శ్రీమతి ఘంటా పద్మశ్రీ ప్రసాదరావుపెదపాడు మండలం ZPTCT భారీ మెజార్టీ అందించిఅఖండ విజయం చేకూర్చిన పెదపాడు మండల ప్రజలకు నాయకులకు వైయస్ఆర్సీపీ అభిమానులకుపేరుపే... ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను...డు ఘంటా ప్రసాదరావు జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు, ఇంద్రకీలాద్రి ట్రస్ట్ బోర్డ్ మెంబర్.

## ప్రమాణస్వీకారం చేసిన మండల సరస్వతి కొండలరావు



సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా పాలన ప్రతినిధి.. దెందులూరు శాసనసభ్యులు శ్రీ కొఠారు అబ్బయ్యచౌదరి ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ కొఠారు రామచంద్రరావు ఆశీస్సులతో,జడ్పీటిసిగా ఏలూరు రూరల్ మండలం చరిత్రలో మొట్టమొదటిసారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేడు ప్రమాణస్వీకారం చేసిన శ్రీమతి మండల సరస్వతి కొండలరావు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరియు శ్రీమతి మండల సరస్వతి కొండలరావు, ఏలూరు రూరల్ మండలం వారి దంపతులకు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు తేరా ఆనంద్ నాయకులు కూచిపూడి భాస్కర్(బాపన్నయ్య) మాదేపల్లి సర్పంచ్ కొరపాటి ప్రభుదేవా ఉప సర్పంచ్ ఏన్ రాధాకృష్ణ నాయకులు బొల్లిముంత రామ్మోహన్ రావు కొల్లేరు సంఘ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లె ప్రసాద్ మూడు మండలాల జడ్పీటీసీలు ఏలూరు ఎంపీపీ పి శ్రీనివాసరాజు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు వారి అభిమానులు శ్రీమతి మండల సరస్వతి కొండలరావు దంపతులకు సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు....

## కంచికచర్లలో సిపిఐ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం




కంచికచర్ల సెప్టెంబర్ 27 (ప్రజాపాలనప్రతినిధి) : బిజెపి విధానాలను తిప్పికొట్టండి- దేశాన్ని రక్షించండిఅంటూ చేపట్టిన బంద్ కంచికచర్లలో సోమవారం ప్రశాంత వా తావరణంలో సాగింది. కంచికచర్ల పట్టణంలో చేపట్టి న భారత్ బందులో సిపిఐ పార్టీ కార్యకర్తలు బందులో పాల్గొని బోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్ట ణంలో లో లో సంపూర్ణ బంద్ కి సహకరించాలని తిరి గి ప్రభుత్వ కార్యాలయాలను వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలు హెూటల్స్ సినిమా హాల్లో మూయించారు. ఈ బంద్ లో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేటర్లకు కట్టబెట్టడం ఉద్యోగాలను ఊడ పీకటం, నిరుద్యోగం పెంచటం ధరలు పెంచి జ నం పొట్ట కొట్టడం కార్మిక హక్కులు పౌర హక్కులు మానవ హక్కులు హరించడం తదితర ప్రజా వ్యతి రేక విధానాలపై ప్రజలు తిరగబడతారని బీజేపీకి తన మిత్రులు కార్పొరేటర్లకు తెలుసు. ప్రజలను అణచి వే సేందుకు ఇలాంటి భయంకరమైన నియంతృత్వ చ ట్టాలతో హక్కుల కోసం నిలిచే వారిని జైల్లో పెడు తు న్నారని మరోవైపు ప్రజలు ఐక్యతను దెబ్బతీసే మత విద్వేషాలు కులతత్వం ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తు న్నారని అన్నారు అంతేకాకుండా ఆర్ ఎస్ ఎస్ బజ రంగ్ దళ్ తదితర సంస్థలను అరాచకాలను బిజెపి రెచ్చగొడుతున్నారు. ఈ కార్యక్రమంలో లో సిపిఐ కా ర్యకర్తలు జి నరసింహారావు శేషం ప్రసాదు తంగిరాల అంతోని రాజు పి వి దాసు పి జీవన్ కుమార్ ఎస్ శే ఖర్ ఎస్ తరుణ్ పి వేణు ఆర్ రామకృష్ణ నాని వెంక య్య ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక బిల్లులను ఉపసంహరించుకోవాలి: జిల్లా డిసిసి అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్



నరసరావుపేట, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యములో ఏఐసీసీ ,మరియు పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు అఖిల భారత్ రైతు పక్షాల పిలుపు ఇచ్చిన భారత్ బంద్ కు కార్యక్రమానికి నరసరావుపేట పట్టణములో విజయవంతం చేశారు . ఈ సందర్భముగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తయారు చేసిన మూడు రైతువ్యతిరేక బిల్లులను ఉపసంహరించుకోవాలని ,అలాగే పెట్రోల్ డీజల్,గ్యాస్ ధరలు తగ్గించాలని ,ప్రతి కుటుంబానికి అవసరమైన నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నరసరావుపేట వీధులలో ప్రదర్శన నిర్వహించి బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్.ఎం.బాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర భాషా పీర్ , చిన్న గురు ,రమేష్ ,కొండలు , బాజి తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పెనుమత్స శ్రీనివాసరాజు ఏకగ్రీవంగా ఎన్నికయైన శుభ సందర్భంగా రూలర్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు తేరా ఆనంద్ వైయస్ఆర్ సీపీ నాయకులు కూచిపూడి భాస్కర్ (బాపనయ్య )ఎంపీపీ పెనుమత్స శ్రీనివాస్ రాజు మరియు వారి టీం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..

## యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు: డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



విశాఖపట్నం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన బ్యూరో ) :గులాబ్ తుఫానుతో శ్రీకాకుళం జిల్లాలో యుద్ధ ప్రాతిపదికనా సహాయక చర్యలు జిల్లా యంత్రాంగం చేపడుతుందని డిప్యూటీ సి. ఎం. ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. అయన సోమవారం ఉదయం గులాబ్ తుఫాన్ పరిస్థితి పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తుఫాన్ లో ఒకరు చనిపోయారని,మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి రూ.ఐదు లక్షలు ఎక్స్ గ్రేసియా ప్రభుత్వం చెలిస్తుందన్నారు.మరో రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఇప్పటి వరకూ 1500 మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ గుప్తా శ్రీకాకుళంలోనే ఉండి సాధారణ స్థితికి పరిస్థితులు వచ్చేంతవరకు అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు.పంట నష్టపరిహారం గురించి ఇంకా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సి ఉందని అన్నారు.చాలా చోట్ల పడిపోయిన చెట్లను తొలగించి రవాణా వ్యవస్థకు అంతరాయం లేకుండా చేస్తున్నామని చెప్పారు.అన్ని చోట్లా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని అన్నారు.

## బంటుమిల్లిలో బంద్ విజయవంతం



బంటుమిల్లి (పెడన), సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: పెడన నియోజక వర్గంలోని పెడన బంటుమిల్లి గూడూరు కృత్తివెన్ను మండలాల్లో భారత్ బంద్ విజయవంతంగా జరిగింది ఉదయం నుండి వైసిపి వామపక్ష నాయకులు వివిధ షాపులు వద్ద కు వెళ్లి బంద్కు సహకరించాలని కోరారు ఆర్టీసీ బస్సులు నడపలేదు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ముందుగానే స్వచ్ఛందంగా మూసివేశారు బ్యాంకులు తెరుచుకోలేదు వ్యాపారస్తులు అందరూ బంద్కు సహకరించారు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా బందరు రూరల్ సిఐ నాగుల కొండయ్య బంటుమిల్లి ఎస్ఐ తిరుమలరావు కృత్తివెన్ను ఎస్ఐ గణేష్ కుమార్ ఎస్పై మురళి తదితరులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వి లీ వేల చిన్నబాబు వైస్ ఎంపీపీ వాడి మీ చిన్నారి బాబు మండల కన్వీనర్ రాజబాబు మహేష్ తిరుమ నీ శ్రీనివాస రావు బొడ్డు నాగరాజు సుబ్బారావు ఆ లీం వీరబాబు నోరు హాసన్ సిపిఎం పార్టీ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చీరాలలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారత్ బంద్




చీరాల(ఒంగోలు) సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: : సిపిఎం, సిపిఐ, వామపక్షాల, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, భారత్ బంద్లో భాగంగా, సోమవారం చీరాలలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, పట్టణంలోని ప్రధాన కూడలిలో పర్యటిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న, బీజేపీ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, కేంద్ర బిజెపి ప్రవేశపెట్టిన, నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఏఐటీయూసీ, సి.ఐ.టి.యు వామపక్షాలు, టిడిపి,ప్రతిపక్షాలు కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు ,ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాలు మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో, భారత్ బంద్ విజయవంతమైంది.స్వచ్ఛందంగా కార్పొరేటుసంస్థలు, దుకాణాలు, వ్యాపారాలు.మూసేసిరాజకీయ బంద్ కు సంఘీభావం తెలిపి సహకరించారు. భారత్ బంద్ సన్నాహక కార్యక్రమాల ముగింపు సందర్భముగా, ఆదివారం సాయంత్రం మోటార్ సైకిళ్ళ ర్యాలీ జరిగింది. ఏఐటీయూసీ నాయకులు అచ్యుతుని బాబూరావు, సీఐటీయూ నాయకులు బత్తుల శ్యామ్యూల్,టీడీపీ నాయకులు ఈడిగ.మోహన్ గౌడ్, సమాజ్ వాది పార్టీ నాయకులు సయ్యద్ బాబు,వామపక్షాల నాయకులు వసంతరావు, మేడా వెంకట్రావు, ఎన్.బాబూరావు,ప్రజా సంఘాల నాయకులు మాచర్ల మోహన్ రావు, మోహన్ కుమార్ ధర్మా, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఎలిజబెత్ రాణి, తదితర ట్రేడ్ యూనియన్లు, వామపక్షాల, టీడీవీ, ప్రజాసంఘాల, రాజకీయా పార్టీల నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాను పట్ల అప్రమత్తం: ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి



ఏలూరు, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: గులాబ్ తుఫాన్ ఎఫెక్ట్ పరిసర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం. లోతట్టు ప్రాంతాలు జలమయం. దెందులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల నాయకులను అధికారుల్లో అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ 4 మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ గులాబ్ తుఫాన్ ఎఫెక్ట్ఎదుర్కొనటానికి కి సిద్ధంగా ఉండాలని రైతులను అప్రమత్తం చేయాలని పలు విషయాలు పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులుకొఠారి అబ్బయ్య చౌదరి నాయకులకు అధికారులకు సూచించారు నాగహనుమాన్ ఫ్యాక్టరీ వద్ద పరిశీలిస్తున్న కొఠారి అబ్బయ్య చౌదరి వారి వెంట అధికారులు నాయకులు తదితరులు ఉన్నారు....

## ప్రకృతి సంరక్షణపై డాక్టరేట్ పొందిన కొమేర జాజి



కారంపూడి, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకృతి సంరక్షణ గౌరవ డాక్టరేట్ పొందిన కుమ్మెర జాజి కు మండల ప్రజలు ఘనంగా సత్కరించారు చెన్నై యూనివర్సిటీ నందు ఆధ్యాత్మిక సేవ ప్రకృతి సంరక్షణ గౌరవ డాక్టరేట్ ను చెన్నై యూనివర్సిటీ వారు ప్రశంస పత్రం తోపాటు డాక్టరేట్ అందించారు కోమేర జాజి మాట్లాడుతూ విలేజ్ లైఫ్ జర్నీ యూట్యూబ్ ఛానల్ లో సుమారుగా ఆరు కోట్లమంది పైగా చూసినందుకు డాక్టరేట్ అందిందని కొమేర జాజి తెలిపారు మండల ప్రజలు మాట్లాడుతూ మన మిత్రుడు మన గ్రామ నివాసి అయిన డాక్టరేట్ రావడం చాలా గర్వ కారణం అని ఇక భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో గౌరవ అవార్డులు అందుకోవాలని మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.


## వర్షంలోనూ బంద్ నిర్వహిస్తున్న సిపిఎం, ప్రజాసంఘాలు, టీడీపీ, కాంగ్రెస్ నాయకులు

### నందిగామలో సంపూర్ణం గా భారత్ బంద్




నందిగామ, సెప్టెంబర్27 ప్రజాపాలనప్రతినిధి: వర్షాన్ని సై తం లెక్కచేయకుండా నందిగామ లో సోమవారం సిపి ఎం ప్రజాసంఘాలు, టిడిపి, కాంగ్రెస్ నాయకులుబంద్ నిర్వహించారు.భారత్ బంద్ కు మద్దతుగా తెలుగుదే శం, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ మరియు పలు పార్టీలు పట్టణంలో సంపూర్ణ బంద్ కి సహక రించారని వర్షా న్ని లెక్క చేయకుండా పట్టణంలో తిరిగి కార్యాలయాలను ,షాపులను మూసి వేయించారుఈ బంద్ లో మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ రాజు, సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఐ చూం దూరు సుబ్బారావు సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం కట్టా చాంమతి , జక్కలూరి రవి ,గోపి నాయక్ ,దామోదర్ ఎలక్ట్రికల్ యూనియన్ జవ్వాజి శ్రీనివా సరావు ,మరియు టిడిపి రైతు విభాగం అధికార ప్రతి నిధి అమ్మినేని జ్వాలా , టిడిపి నందిగామ టౌన్ అధ్య క్షులు ఏచూరి రాము నాయకులు బుచ్చిబాబు ,మ నబోతుల నరసింహరావు ఇతర పార్టీల ముఖ్య నా యకులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి



నరసరావుపేట, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: గుర్రం జాషువా 126 జయంతి రోజు మంగళవారం నరసరావుపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా గుర్రం జాషువా విగ్రహావిష్కరణ కార్యమని జయప్రదం చేయాలని గోపి రెడ్డి యువసేన అధ్యక్షులు పంగులూరి విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం విజయ్ కుమార్ వి లేఖలతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యా శాఖ మంత్రి సురేష్ ,హెూంమంత్రి సుచరిత, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీ డొక్కా వర ప్రసాద్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాసం నుండి భారీ ర్యాలీ జరుగుతుందని .ఈ ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలోని పట్టణంలో లో ఉన్న జాషువా అభిమానులు వైఎస్ఆర్సిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమి జై రావు బొమ్మ జయరావు కొండ రాజేష్ జంగాల ఖాదర్ మందపాటి ఇ సాకు తదితరులు పాల్గొన్నారు

# జోరు వానలో బందుకు జై కొట్టిన పార్టీలు

కారంపూడి, సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ కార్యక్రమం జరిగింది ఈ బందుకు సిపిఐ సిపిఐ ఎంఎల్ కాంగ్రెస్ టిడిపి ప్రజా సంఘాలు కలిసి బంద్ చేయడం జరిగిందని ముందుగా కారంపూడి సెంటర్ నుండి స్టేట్ బ్యాంక్ వరకు ర్యాలీగా వెళ్లి షాపుల స్వచ్ఛందంగా మూసివేయించారు విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులు బందుకు సహకరించి మూసి వేయడం జరిగింది బందు గురించి సిపిఎం మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పెద్ద నోట్ల రద్దు జిఎస్టి కేంద్ర ప్రభుత్వ ఆస్తులు అమ్మకం చేయడం వలన మన దేశ ప్రజలకు కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు రైతులపై మూడు రకాల చట్టాలను తెచ్చి రైతులు భారమైనది అని అన్నారు అలాగే మన రాష్ట్రంలో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కొన్ని కంపెనీలకు అప్పనంగా అమ్మాలని ప్రభుత్వ ఆస్తులను బిఎస్ఎన్ఎల్ రైళ్ల పోస్టల్ మొదలగు ఆస్తులను ప్రైవేటు




వ్యక్తులకు అమ్మకానికి పెట్టి చోద్యం చేస్తున్నారని తక్షణమే వీటిని ఆపాలని మూడు నెలల చట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ ఎంఎల్ జక్కంపూడి పద్మ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యావసర సరుకులు విపరీతంగా పెంచి సామాన్యుడికి భారంగ ఉందన్నారు కాంగ్రెస్ నాయకుడు గమిడి నాగరాజు టిడిపి మండల అధ్యక్షులు ఉన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నెలల తరబడి ఢిల్లీ నడిబొడ్డున పోరాటం చేస్తున్న రైతులను పట్టించుకోకుండా విహార యాత్రలు చేస్తున్న దేశ ప్రధాని రైతుల ఉద్యమాన్ని అవహేళన చేస్తూ చిత్తశుద్ధి లేని పాలన చేస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సురె హనుమంతరావు చెన్నయ్య సుభాని యేసయ్య ప్రసాదు లింగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ నాయకులు రామ్మూర్తి నాగేటి సుబ్బారావు వెంకటేశ్వర్లు సైదయ్య టిడిపి పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ నేలపాటి సాంబయ్య కందుల వెంకటేశ్వర్లు ఆముదాలపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల విడుదలకు పేటీఎంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ భాగస్వామ్యం

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, పేటీఎం విసాతో సిద్ధంగా ఉన్న క్రెడిట్ కార్డుల సమగ్ర శ్రేణిని విడుదల చేసే పథకాలను ప్రకటించింది. తన వినూత్న తరహా భాగస్వామ్యం వినియోగదారుల వలయంలో అత్యంత విస్తృత శ్రేణి ఆఫర్లను అందించే ఉద్దేశాన్ని కలిగి ఉండగా, అందులో మిలేనియల్స్, వ్యాపారాల యజమానులు, వ్యాపారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రెడిట్ కార్డులను రిటెయిల్ వినియోగదారుల ప్రత్యేక అవసరాలకు తగినట్లు కస్టమైజ్ చేసేందుకు అవకాశం ఉండగా, కొత్త క్రెడిట్ వినియోగదారుల నుంచి ఇప్పటికే క్రెడిట్ కార్డులను విస్తృతంగా వినియోగించే వారి వరకు ఈ వర్గంలో అత్యుత్తమ రివార్డ్స్, క్యాష్‌బ్యాక్‌ను వినియోగదారులకు అందిస్తుంది. కొత్త కార్డులు చిన్న వ్యాపారాలను నిర్వహించే యజమానులకూ సౌలభ్యాన్ని అందించనున్నాయని పేటీఎం లెండింగ్ విభాగం సీఈఓ భవేశ్ గుప్త తెలిపారు. వీటి విడుదలను అక్టోబరు 2021లో పండుగ సీజన్‌కు నిర్ణయించగా, క్రెడిట్ కార్డు ఆఫర్లు, ఇఎంఐలు, బై నౌ పే లేటర్ ఎంపికలకు ఎక్కువ మంది వినియోగదారుల డిమాండ్ల నేపథ్యంలో డిసెంబరు 2021 చివరి వరకు సంపూర్ణ ఉత్పత్తుల శ్రేణిని అందించనుందని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పేమెంట్స్, కన్స్యూమర్ ఫైనాన్స్, డిజిటల్ బ్యాంకింగ్ అండ్ ఐటి గ్రూప్ హెడ్ పరాగ్ రావు పేర్కొన్నారు. వీసా ఇండియా, దక్షిణాసియా గ్రూప్ కంట్రీ మేనేజర్ టి.ఆర్.రామచంద్రన్ మాట్లాడుతూ పేటీఎం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో భాగస్వామ్యానికి, పూర్తి స్థాయి వీసా పరిష్కరణలు, సామర్థ్యతలను జారీ చేసేందుకు గర్వపడుతున్నామని అన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



పెనుగంచిప్రోలు సెప్టెంబర్ 27(ప్రజా పాలనప్రతినిధి) : ఎస్ఐ హరి ప్రసాద్ కి రాబడిన సమాచారము మేరకు పెనుగంచిప్రోలు గ్రామ మున్నేరు బ్రిడ్జి పైవారి సిబ్బందితో వాహనాలని తనికీ చేయుచుండగా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామమునకు చెంది న ఇద్దరు వ్యక్తులుపిడతల నాగభూషణం, సాంబత్తిన గోపి, ఆను వార్లు ఎపి 39 బిజడ్0833 నంబర్ కల్గిన హీరో గ్లామర్ మోటార్ సైకిల్ పై రెండు మూటలతో శి వాపురం వైపు నుండి వస్తుండగా అనుమానముతో వారిని అదుపులోనికి తీసుకుని వారివద్ద ఉన్న రెండు మూటలని మరియు మోటార్ సైకిల్ని పరిశీలించగా సదరు రెండు మూటలలో తెలంగాణా రాష్ట్రం కి చెం దిన 180ఎంఎల్ లిక్కర్ బాటిళ్ళు 230 అక్రమముగా తీసుకుని వస్తు%శీ%డటాన్ని గమనించి సదరు ఇద్దరు వ్యక్తులని మరియు రెండు మూటలలో ఉన్న అక్రమ మద్యం సీసాలని మరియు వారు నేరము చేయడా నికి ఉపయోగించిన హీరో గ్రామర్ మోటార్ సైకిల్ను స్వాదీనపరచుకుని వారిపై కేసు నమోదు పరచడ మై నది. సదరు అక్రమ మద్యం బాటిళ్ళ విలువ సుమా రుగా రూ 27,600/- ఉంటు%శీ%దనితెలిపారు

## వర్క్‌ఫోర్స్ లో అమెజాన్ ఇండియా వైవిధ్యం



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి :ప్రపంచ ఆరోగ్య సంస్థ 2018 లో ప్రచురించిన తన నివేదికలో దాదాపు 63 మిలియన్ల మంది భారతీయులు పాక్షికంగా లేదా పూర్తిగా వినికిడి లోపంతో బాధపడుతున్నారని పేర్కొంది. మాట్లాడేందుకు ఇంకా వినికిడి లోపంతో జీవితాన్ని గడపడం వీరికి నిత్యం సవాలుగా ఉంటుంది. అటువంటి వారిలో ఒకరైన 30 ఏళ్ల జి.జస్వత్ రెడ్డి కథ ఇది. హైదరాబాద్ లో పుట్టి పెరిగిన జస్వత్ 2019 సెప్టెంబర్ నుంచి అమెజాన్ ఇండియాలో ఫుల్ ఫిల్ మెంట్ సెంటర్ – హౌస్ అసిస్టెంట్ గా తన కెరీర్ ప్రారంభించారు. అంతకుముందు, జస్వత్ ఒక స్థానిక ఎన్జిఓ సహకారంతో కొత్త నైపుణ్యాలను నేర్చుకున్నారు. ఇతర ఉద్యోగుల మాదిరిగా తనతోనూ సమానంగా వ్యవహరిస్తారా అని జస్వత్ భయపడినప్పటికీ గత రెండేళ్లుగా, జస్వత్ ఫుల్ ఫిల్మెంట్ సెంటర్ లోని అనేక ఇతర అసోసియేషన్లకు రోల్ మోడల్ గా ఉండటమే కాకుండా, కంపెనీలో ఆన్ బోలో సహాయపడేందుకు, కొత్తగా విధుల్లో చేరే దివ్యాంగులకు శిక్షణ ఇచ్చేందుకు రాయబారిగా కూడా వ్యవహరిస్తున్నారు. అమెజాన్ ఇండియా తన జీవితానికి ఆర్థిక స్థిరత్వం మరియు భద్రతా భావాన్ని తీసుకురావడమే కాకుండా, మ్యాచ్ మేకర్ గా వ్యవహరించేందుకు సంస్థ కీలకపాత్ర పోషించిందని జస్వత్ పేర్కొన్నారు. 2020 లో సహోద్యోగి ఉమారాణిని చేసుకున్నారు. అమెజాన్లో ప్రతి ఒక్కరూ సమాన విలువతో మరియు సమానంగా గణించబడతారని జస్వత్ సగర్వంగా చెబుతున్నారు. విభిన్న దృక్పథాలకు విలువనిచ్చే అమెజాన్ ఇండియా తన వర్క్ ఫోర్స్ లో వైవిధ్యం, సమానత్వం ఇన్‌క్లూజన్ కోసం నిరంతరం శ్రమిస్తోంది.

## గులాబ్ తుఫాన్ పై ఎమ్మెల్యే సమీక్ష



భీమవరం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : గులాబ్ తుఫాను ప్రభావం పై సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తాసిల్దార్ ఏ వి రమణరావుతో సమీక్షించారు. మూడురోజులపాటు ఈ తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ అధికారులు ఇప్పటికే ప్రకటించారని, ముఖ్యంగా పంటపొలాలను సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, జనజీవన స్రవంతికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పంటచేలలో ముంపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు తోడితే ముంపు బారినుండి పంటపొలాలను రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తీర గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా క్షేత్రస్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించి వారితో ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులు సమన్వయం చేసుకుని తుఫాను ప్రభావం వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు ఆదేశించారు.

## ఆర్థిక సహాయం జేసిన...అమరా



కావలి సెప్టెంబర్ 27ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న బైసాని మాధవీలతకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం డాక్టర్ మనోహర్ బాబు హాస్పిటల్ వద్ద , కనుమర్లపూడి నారాయణ చేతుల మీదుగా బైసాని మాధవీలత కుమారుడు సుమంత్ కు అందజేశారు. మామిడి రామకృష్ణ ,చీదేళ్ల కిషోర్ గుప్తా ,పెట్టగాని రమేష్ ,గాధంశెట్టి మధు ,ఓరిగంటి రామకృష్ణ సహకరించిన ఆర్యవైశ్య బృందానికి అమరా వేదగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాటి మాల్యాద్రి ,గుర్రం వెంకటేశ్వర్లు ,నవీన్ కుమార్ ,ఓలేటి రాము ,విశ్వనాధుని బాజీరావ్ ,బొగ్గవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాష్ ఆధ్వర్యంలో "జాతీయ స్కాలర్ షిప్ పరీక్షలు"



కరీంనగర్,ప్రజాపాలన ప్రతినిధి :ఆకాష్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యాన 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు జాతీయ స్కాలర్ షిప్ పరీక్షలను (ఏ ఎస్ టి హెచ్ ఈ)డిసెంబర్ 4 నుంచి 12వరకు నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఈ మేరకు ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ కార్యాలయంలో సంస్థ దక్షిణ భారత రీజినల్ అకాడమీ డైరెక్టర్ చందన్ చాంద్, ఏపీ రీజినల్ బిజినెస్ హెడ్ గిరి శ్రీపతి, డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, స్టార్ వి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కొమ్మినేని వెంకటేష్ లు టాలెంట్ హంట్ ఎగ్జామ్ గోడపత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆన్లైన్, ఆఫ్లైన్ విధానాల్లో ప్రతిభ ఉన్న ఇంజనీరింగ్, మెడికల్ ప్రతిభ విద్యార్థులకు జాతీయ స్కాలర్ షిప్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్యూషన్ ఫీజు పై స్కాలర్షిప్ తో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు బహుమతులు కూడా ప్రదానం చేస్తామన్నారు.డిసెంబరు 4 నుంచి ఆన్లైన్ పరీక్షలను ఉదయం పది గంటల నుంచి రాత్రి ఏడు గంటల మధ్యన గంట పాటు 12వ తేదీవరకు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ఆఫ్లైన్ పరీక్షలు డిసెంబర్ 5 , 12 తేదీల్లో రెండు షిఫ్టుల్లో ఉదయం పదిన్నర నుంచి పదకొండున్నర వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఆకాష్ కేంద్రాలలో నిర్వహిస్తారన్నారు. ఈ పరీక్షకు మొత్తం 90 మార్కులు వుంటాయని, విద్యార్థుల తరగతి, కోరుకున్న స్ట్రీమ్ కు సంభందించి 35 మల్టీపుల్ ఛాయస్ ప్రశ్నలు ఉంటాయన్నారు. ఆన్లైన్లో పరీక్ష రాసే వారు పరీక్ష తేదికి మూడు రోజుల ముందు వరకు, ఆఫ్ లైన్లో అయితే పరీక్ష తేదికి ఏడు రోజుల ముందు వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. పరీక్ష ఫీజు రూ.99 ఆన్లైన్ లో లేదా సమీపంలోని ఆకాష్ ఇన్స్టిట్యూట్లో చెల్లించవచ్చున్నారు. ఈ ఏడాది వివిధ గ్రేడ్ లలో అత్యున్నతంగా నిలిచే ఐదుగురు విద్యార్థులు తమ తల్లిదండ్రుల్లో ఒకరితో కలిసి ఉచితంగా నాసా సందర్శించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆకాష్ ఇన్స్టిట్యూట్ ఏడి సిహెచ్ విజయ్ కుమార్, విజయవాడ బ్రాంచ్ హెడ్ సూర్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తోట సీతారామలక్ష్మిని కలిసిన ఆచంట జడ్పీటీసీ



భీమవరం, సెప్టెంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆచంట జెడ్పీటీసీగా నూతనంగా ఎన్నికైన ఉప్పలపాటి సురేష్ బాబు, ఆచంట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు దిగుమర్తి సూర్యకుమారిలు నరసాపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మిని సోమవారం భీమవరంలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల జరిగిన జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో ఆచంట మండలం నుండి నూతనంగా ఎంపికైన జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబును ఎంపీపీగా ఎన్నికైన దిగమర్తి సూర్యకుమారి ఇతర ఎంపీటీసీ సభ్యులను అభినందించారు. తెలుగుదేశంపార్టీ విజయానికి కృషిచేసిన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మండల టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేతా మీరయ్య, అల్లం పద్మావతి, తమ్మినీడి ప్రసాద్, అల్లం సూర్యప్రకాష్, కేతా మురళి, బాలం రమణ, ఉంగరాల లక్ష్మణ్, జిల్లెళ్ల సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ మొండి వైఖరి విడనాడాలి

### జర్నలిస్ట్ ల నిరసన కార్యక్రమములో అంబటి ఆంజనేయులు డిమాండ్




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : వ్యవసాయ సాగు చట్టాల రద్దు కోరుతూ ఏడాదికాలంగా ఉద్యమిస్తున్న రైతాంగ సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ తక్షణమే పరిష్కరించాలని ఐ జె యూ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు డిమాండ్ చేసారు . కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం జరిగిన భారత్ బంద్ కు మద్దతుగా ప్రెస్ క్లబ్ వద్ద జర్నలిస్ట్ లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భముగా అంబటి మాట్లాడుతూ రైతాంగ హక్కులకు, ఆహార భద్రతకు భంగం కలిగించే మూడు సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికీ అన్నం పెట్టే అన్న దాతలు గత 11నెలలు గా ఎండా, వాన , చలిని సైతం లెక్కచేయకుండా నిరవధిక ఆందోళన చేస్తున్నా ప్రధాని మోడీ తనకేమి పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ఇక నైనా మొండి వైఖరి విడనాడి తక్షణమే రైతు సంఘాలతో చర్చించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమములో ఎ పి యు డబ్ల్యు జే కృష్ణా అర్బన్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్ క్లబ్అ ధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.రామారావు, శివరామకృష్ణ , తిరుమలరావు, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి




నరసాపురం, సెప్టెంబరు 27 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం పట్టణంలో నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ భారత్ బంద్ నిర్వహించారు. ఈ నిరసనలో భాగంగా రాయపేట కార్యాలయం, పంజా సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వామపక్ష నాయకులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రపతి ఆమోదం తెలిపిన కొత్త వ్యవసాయ చట్టానికి సంవత్సరం అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా 500 పైగా రైతుసంఘాలు భారత్ బంద్ కు పిలుపునిచ్చారని అన్నారు. ఈ బంద్ కు టిడిపి తో పాటు, వామ పక్షాలు సిపిఎం, సీపీఐ ఇతర వామ పక్ష పార్టీలు, రైతు సంఘాలు మద్దతు తెలిపాయని అన్నారు. అన్నం పెట్టే రైతన్న దేశ వ్యాప్తంగా 10 నెలలుగా ఎండనక, వానానక పోరాడుతున్న రైతన్నను బిజెపి ప్రభుత్వం శత్రు సైన్యంపై దాడి చేస్తున్నట్లు వ్యవహరించటం సిగ్గుచేటని అన్నారు. రైతన్నను అన్యాయం చేస్తూ కార్పొరేట్ వ్యవస్థకు బిజెపి ఊతమివ్వటం దుర్మార్గమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాస్తూ లేబర్ కోడ్ చట్టాలు తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వ్యవసాయ చట్టం రద్దు చెయ్యాలని, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణ ఆపాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వామ పక్ష నాయకులు మాట్లాడుతూ బిజెపి రైతన్న పై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు వెయ్యి అందిస్తూ, ప్రభుత్వ రంగాలను ప్రవేటికరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. విశాఖ ఉక్కు ప్రవేటికరణ రద్దు చేయాలని, పెంచిన నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిటికెల రామ్మోహనరావు, కొట్టు పండు, బండారు పటేల్ రాజానాయుడు, రేవు ప్రభుదాస్, బళ్ల మూర్తి, అంబటి ప్రకాష్, జక్కంశెట్టి వెంకటేశ్వరావు, సత్తినేని సర్వేశ్వరరావు, అందే సత్యనారయణ, అయితం చందు, కుక్కల రవి, శింగంసెట్టి తాతాజీ, మండేల సత్యనారయణ, కురెళ్ళ అర్జునరావు, గన్నవరపు శ్రీను, రెడ్డిం శ్రీను, అడిదేల డానియల్, ముంగంటి శివ గణేష్, నడిపుడి శ్రీను, బుల్లెట్ శ్రీను, పులపర్తి శ్రీధర్, అధికారి కిరణ్, నక్క ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విన్సెంటు సంఘం సేవలు అభినందనీయం: ఏ.పి.సి శేఖర్ జెడ్పిటిసి కీర్తి సౌజన్య



కంచికచర్ల, సెప్టెంబర్27 (ప్రజాపాలనప్రతినిధి) : విన్సెటు దెపాల్ సంఘం సేవలు మరువలేనివి అని కృష్ణ జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అమర్ల పూడి శేఖర్ వీరులపాడు జెడ్పీటీసీ సభ్యురాలు కీర్తి సౌజ న్య పేర్కొన్నారు దె.పాల్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక ఆర్.సి.యమ్ చర్చి నందు సోమవారం పేద కు టుంబాలకు చెందిన 40 మంది మహిళలుకు శేఖర్ సౌజన్య చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమం గావించారు ఈ సందర్భంగా శేఖర్ సౌజన్యలు మాట్లాడుతూ విన్సెంట్ సంఘం ఆధ్వర్యంలో అట్టడుగు స్థా యిలో ఉన్న అతి పేద కుటుంబాలకు ఆసరాగా ఉం టూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం చాలా అ భినందనీయమన్నారు తదనంతరం శేఖర్ సౌజన్య లను చర్చి ఫాదర్ శాలువాతోసత్కరించారు ఈకార్యక్ర మంలో సంఘం అధ్యక్షులు సురేష్ జయకుమా ర్,ట్రె జరర్. సునీత, శంకర్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలు



నరసాపురం, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : అధికారులు, ప్రజాప్రతినిధులు వద్దకు వెళ్లవలసిన అవసరం లేకుండా సుదూర ప్రాంతాలనుండి ప్రజలు ఫోన్ ద్వారా వారి సమస్యలను తెలియజేస్తే వెనువెంటనే తాను కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను వేగవంతంగా పరిష్కారం చేసేదిశగా డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ఉపయోగపడుతుందని నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుమారు 30 సమస్యలను తన దృష్టికి ప్రజలు తీసుకురావడం జరిగిందని వీటిలో ప్రధానంగా సీఎం రిలీఫ్ ఫండ్, ఇళ్ల స్థలాలు, తాగునీరు, రహదారులు వంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. త్రాగునీటికి గాని రోడ్లకుగాని ఎక్కువ నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమపథకాలలో భాగంగా అర్హత ఉన్నవారికి తెల్లరేషన్ కార్డు, సీఎం రిలీఫ్ ఫండ్ గాని పెద్ద ఎత్తున ప్రభుత్వం అందజేస్తుందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్దఎత్తున ప్రతిఇంటిని సర్వేచేసి పేదరికం అర్హతగా రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, పింఛన్లు అందించామని సర్వేను పూర్తి పారదర్శకంగా నిర్వహించామని ఒకటికి రెండుసార్లు వెరిఫికేషన్ చేయడం జరిగిందని అన్నారు. ఆధార్ కార్డు డేటా ఆధారంగా ధనిక, పేద వెరిఫికేషన్లో కొంతమందికి పింఛన్లు గాని రేషన్ కార్డులు గానీ అక్కడక్కడ రద్దవుతున్నాయని వీటిలో మూడు ఎకరాలకన్నా ఎక్కువ భూమి కలిగిఉండటం, 350 యూనిట్ల కన్నా ఎక్కువ విద్యుత్ వాడకం, అధికంగా పన్నులు చెల్లించడం, సొంతకారు కలిగిఉండటం వంటి కారణాలవల్ల రేషన్ కార్డు రద్దవుతుందని రేషన్ కార్డు రద్దు కావడంతో సాధారణంగా ఇతర సంక్షేమపథకాలు కూడా సాధారణంగా ఆగడం జరుగుతుందని శాసనసభ్యులు వివరించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరి పింఛన్ గాని రేషన్ కార్డు కానీ రద్దుచేయడం జరగదని, పేదరికమే కొలమానంగా సంక్షేమ పథకాలు వర్తింపచేస్తున్నామని శాసనసభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, ఎంపీడీఓ శివ ప్రసాద్ యాదవ్, బూసారపు జయ ప్రకాష్, ఎలక్ట్రికల్ ఏ.డి మధు, ఎ ఇ మల్లేశ్వరరావు, మున్సిపల్ ఏ ఇ సునీల్ ,మెర్లిన్, సుమన్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యం.బి.సి.ల సమస్యలు వెంటనే పరిష్కరించండి



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపక్ష బి.సి అంచనాల కమిటీ చైర్మన్ శ్రీ జంగా కృష్ణమూర్తి యం.యల్.సి. దువ్వారపు రామారావు, మరియు కమిటీ సభ్యులు సోమవారం తిరుపతికి విచ్చేసిన సందర్భంగా పద్మావతి అతిథి భవనంనందు ఆంధ్ర ప్రదేశ్ ఎం.బి.సి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీమతి అంబూరు సింధరాజ యం.బి.సి.ల సమస్యలపై నివేదిక సమర్పించారు. గతంలోలా కాకుండా బీసీల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని , నివేదికను పరిశీలించి సమస్యలు పరిష్కరించేలా చేస్తామని కమిటీ తెలియజెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ఎం.బి.సి ఫెడరేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తిరుమల కాటేజీలలో బట్టలు శుభ్రం చేసే పని రజకులకు అప్పగించాలని ఈ విషయంలో టీటీడీ రజకులకు అన్యాయం చేస్తోందని అలాగే కోట్లాది రూపాయల మంగళ్ళ ఆస్తులు స్వాధీనం చేసుకున్నటి.టి.డి కళ్యాణకట్ట భవనాలు, తిరుమల నందు ఎంబీసీ ఏరియా సైతం మంగళ్ళ ఆస్తులు స్వాధీనం చేసుకున్న టీటీడీ తిరుమల నందు మంగళ్ళకు ఒక కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వడంలో మీనవేషాలు లెక్కిస్తుందని,తిరుమల నందు మఠాల పేరుతో అనేక భవనాలకు స్థలాలు ఇచ్చిన టీటీడీ మంగళ్ళకమ్యూనిటీకి ఎందుకు భవనం నిర్మించి ఇవ్వరని కమిటీని నిలదీశారు. ఇంకా రాష్ట్రంలో ఎంబీసీలు ఎదుర్కొంటున్న 11 అంశాలపై కమిటీకి ఒక నివేదికను సమర్పించారు.

## తప్పడు పోస్టు పెడితే తప్పదు మూల్యం సీఐ చంద్రశేఖర్

జగ్గయ్యపేటసెప్టెంబర్27(ప్రజాపాలనప్రతినిధి),సోషల్ మీడియా లో నిరాధారమైనవి పోస్టు చేస్తే కఠిన చర్యలు,విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామజిక మాధ్యమాల్లో మెసేజ్ లు ఫార్వార్డ్ చెయ్యడం నేరం,ఉద్దేశ్యపూర్వకంగా పోస్టు ఫార్వార్డ్ చెయ్యడం చట్టరీత్యా నేరం,ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుకుమారుడి పై తప్పడు రాతల పోస్టు పెట్టిన వారు అరెస్ట్,ఐదుగురు తప్పడు పోస్టు ఫార్వార్డ్ చేశారు,ఒకర్ని అరెస్ట్ చేసాం,నల్గుర్ని త్వరలో అరెస్ట్ చేస్తాం,జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన కొందరు ఈ పోస్టు పలు గ్రూపుల్లో ఫార్వార్డ్ చేశారు,సోషల్ మీడియా లో తప్పడు సమాచారాన్ని పోస్టు చేసిన, ఫార్వార్డ్ చేసిన వారు ఎంతటి వారైనా పోలీసుల నుండి తప్పించుకోలేరు కఠిన చర్యలు తీసుకుంటాం మని జగ్గయ్యపేట సీ ఐ చంద్రశేఖర్ పత్రికా ముఖంగా తెలియజేశారు.



## విశాఖ ఎయిర్పోర్టుకు వరద ముప్పు

విశాఖ: నగర ఎయిర్పోర్టుకు వరద ముప్పు పొంచివుంది. విమానాశ్రయంకు వరదనీరు ముంచెత్తింది. ప్రయాణికులకు అగచాట్లు తప్పడం లేదు. ఎగువన ఉన్న మేఘాద్రి రిజర్వాయర్ నుండి వరద భారీగా క్రిందకు చేరుతుంది. రాష్ట్రంలో 14 జిల్లాల్లో వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు రెడ్ అలర్ట్, పెద్దపల్లి, కరీంనగర్, జనగామ, జిల్లాలకు రెడ్ అలర్ట్, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది.

## నందిగామ మండలం... వీరులపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం

కృష్ణా: జిల్లాలోని నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైర, కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద కృష్ణా నదికి వరద చేరుతోంది. వరద ప్రభావంతో నందిగామ మండలం – వీరులపాడు మండలాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కంచికచెర్ల మండలం చెవిటికల్లు వద్ద లక్ష్మీయ్య వాగు పొంగిపొర్లుతుంది. వీరులపాడు, మండలం కొనతాలపల్లి వద్ద వాగు పొంగి పొర్లుతుంది. అలాగే దోడ్డదేవర పాడు వద్ద బ్రిడ్జి పై నుంచి వరద ప్రవాహం ప్రవహిస్తుంది.

## పెట్రోల్, డీజల్, వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలి: వామపక్షాలు




కావలి సెప్టెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి :తక్షణమే పెంచిన పెట్రోల్ ,డీజిల్ ధరలతోపాటు నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని వామపక్ష కూటములు డిమాండ్ చేశారు. భారత్ బంద్ సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుండి ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ,స్కూళ్ళు ,కాలేజీలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నేతలు దామా అంకయ్య ,పెంచలయ్య ,కరవది భాస్కర్ , మన్నవ రవిచంద్ర ,జ్యోతి బాబురావు ,కండ్లగుంట మధుబాబు నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ,మధ్యతరగతి ప్రజలకు ,కార్మికులకు నడ్డివిరిచే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కార్పొరేట్లకు దేశాన్ని ధారాదత్తం చేస్తూ ,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటి కరుణకు సిద్ధం చేస్తున్నారని అన్నారు. విశాఖఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటు కరుణకకు వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దేశంలో 19 పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయని ,వైకాపా ప్రభుత్వం మాత్రం బస్సులను రద్దు చేసి మద్దతు ప్రకటిస్తున్నట్లు రాజకీయ డ్రామాలు చేస్తుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో రాకముందు 25 ఎంపీలు ఇస్తే నరేంద్రమోదీ మెడలు వంచుతానన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ మాటలన్నీ ఏమైయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ,సిమెంట్ ,ఇసుక ధరలు పెరిగి ధారాదత్తం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని , కరెంట్ బిల్లులు కట్టే పరిస్థితి లేదు ,రాష్ట్రం దివాలా తీసిందని అన్నారు. నరేంద్రమోదీ కి ,జగన్మోహన్ రెడ్డి దాసోహం అయ్యారని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చినటువంటి నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని రైతులు గత 10 నెలల నుండి ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్రం స్పందించ కుండా వారి పై చేడు ప్రచారాలు చేశారని అన్నారు. తక్షణమే పెట్రోల్ ,డీజల్ ,నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు చేపట్టనున్న ప్రతి కార్యక్రమాలు మద్దతు తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం ,న్యూడెమాక్రసి ,టీడీపీ ,కాంగ్రెస్ ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు పర్యటన



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో భారీ వర్షాలకు ప్రభావితమైన కాలనీలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు పర్యటించారు. కుండపోత వర్షానికి మునిగిన ప్రాంతాలను మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర కమిషనర్ ప్రసన్న వెంకటేష్ తో కలిసి సందర్శించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు కండ్రికలో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు అధికారుల ద్వారా సాయం అందించారు. లోతట్టు ప్రాంతాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బోస్ నగర్, ఎల్బీ నగర్, రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్ లలో నీరు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కండ్రిక డీపీ స్టేషన్ ద్వారా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు 33 తూముల్లోకి పారే విధంగా చూడాలన్నారు. నీటమునిగిన ప్రాంతాల నుంచి వర్షపునీటిని తగినన్ని మోటార్ల సాయంతో బయటకు పంపించే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి నగర కమీషనర్ తో చర్చించారు. అదేవిధంగా వర్షపునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా డ్రెయినేజీలలో చెత్తను తొలగించాలని మల్లాది విష్ణు అన్నారు. ప్రతి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. నూజివీడు రోడ్డు మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. మరోవైపు భారీ వర్షాలకు ఏవీఎస్ రోడ్డు, మాకినేని బసవపున్నయ్య స్టేడియం రోడ్డు, ఉడా కాలనీ సహా పలు ప్రాంతాలలో పడిపోయిన చెట్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. పరిస్థితి మెరుగుపడే వరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మల్లాది విష్ణు అన్నారు. ఎమ్మెల్యే వెంట ఈఈ శ్రీనివాస్, వీఎంసీ అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు యర్రగొర్ర శ్రీరాములు, మోదుగుల గణేష్, అలంపూర్ విజయ్ తదితరులు ఉన్నారు.

# 'ప్రజల అవసరాలకు తగ్గట్టుగా విద్య ఉండాలన్నదే ఉద్దేశం': సురేష్

(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వ పథకాలు, అమ్మఒడి అందిస్తున్నందున అధ్యయనం కోసం ప్రభుత్వం కమిటీ వేసిందపి, ఈ కమిటీ ప్రభుత్వానికి తన రిపోర్ట్ ఇచ్చిందని వెలల్లడించారు. స్వచ్ఛందంగా గ్రాంటు, కాలేజీలు, ఆస్తులు వదులుకోవడానికి ముందుకు వస్తే ఏం చెయ్యాలో ప్రభుత్వానికి కమిటీ సూచనలు చేసిందన్నారు. యాజమాన్యాలు అప్పగిస్తే ప్రభుత్వమే నడిపేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'ఏ యాజమాన్యమైన గ్రాంట్ ఇన్ ఎయిడ్ని ఉపసంహరించుకుంటామన్నా అంగీకరిస్తాం. 93 శాతం ఎయిడెడ్ యాజమాన్యాలు పాఠశాలలను ప్రభుత్వానికి అప్పగిస్తూ ఆమోదం తెలుపగా.. 5 నుంచి 7 యాజమాన్యాలు ఆస్తులు కూడా ఇవ్వడానికి ముందుకొచ్చారు. 89 శాతం జూనియర్ కాలేజీలు లెక్చరర్లను సరెండేర్ చేశారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రభుత్వానికి రిపోర్ట్ చేయగా.. 2 వేల ఎయిడెడ్ పాఠశాలల్లో 1200 పైగా స్కూళ్ళు ప్రభుత్వానికి సిబ్బందిని అప్పగించింది. 100 శాతం పాఠశాలలు ఆస్తులతో సహా మొత్తం ఏ ఒక్క స్కూలు కూడా మూతపడదు. ఎవరైనా నడపలేకపోతే ప్రభుత్వ పాఠశాలలుగా మార్చి నడుపుతాం. కాంట్రాక్ట్ లెక్చరర్లు సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం, వర్కింగ్ కమిటీని వేశాం. కాంట్రాక్ట్ లెక్చరర్లు కు ఉద్యోగ భద్రతకు చర్యలు చేపడతాం. ఖాళీలలో వీరిని ఉపయోగించే ప్రయత్నం చేస్తాం. కాంట్రాక్టు లెక్చరర్లు ఎవ్వరు ఉద్యోగాలు పోతాయని ఆందోళన చెందాల్సిన పనిలేదు. గతంలో ప్రభుత్వం పూర్తిగా ప్రయివేటు విద్య వ్యాపారాన్ని ప్రోత్సహించింది. కానీ ఇప్పుడు ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నాం' అని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.



## అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదు:టిడిపి జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేటసెప్టెంబర్27(ప్రజా పాలనప్రతినిధి)తెలం గాణ రాష్ట్రంలో గంజాయి పట్టుకున్న విషయంలో ని న్న, ఈరోజు సోషల్ మీడియాలో వస్తున్న విషయం మీద మాజీ శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తమ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గంజాయి అనేది తెలం గాణలో పట్టుబడింది ఎవరు చేశారు అనే విషయం మీద ఆరోపణలు వచ్చినప్పుడు పట్టాభిరామ్ కి అం దిన సమాచారం మేరకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్ర భుత్వ విప్ సామినేని ఉదయభాను కుమారుడు మీ ద వచ్చిన సమాచారం మేరకు పట్టాభిరాం ఆరోపిం చారు. ప్రజాప్రతినిధుల మీద రాజకీయ నాయకుల మీద అనేక రకాలైన ఆరోపణలు వస్తాయి అది చేయ నప్పుడు చేయలేదు అని నిరూపించుకోవాలి తప్పా పట్టాభిరామ్ ని పిచ్చికుక్క, పంది అని ఇష్టాను రా జ్యంగా అసభ్య పదజాలంతో మాట్లాడడం సమంజ సం కాదు మీ సతీమణి గురించి మాట్లాడినప్పుడు మాకు బాధాకరమే ఆదేవిధంగా మీరు చంద్రబాబు నాయుడుసతీమణి, నారా లోకేష్, సతీమణి ని టెస్టులు చేయించాలి అనడం అనేది ఎంతవరకు సబ బు? కరెక్ట్ నా, మీరు మాత్రం మీ ఇష్టాను రాజ్యంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం అదే విధంగా చంద్రబాబు నాయుడు హయాంలో హెరిటేజ్ పాల ప్యాకెట్ లలో హెరాయిన్ ప్యాకెట్లు పంచారని ఆరో పించడం, లేకపోతే చంద్రబాబు వల్ల ఎంపీ కేశినేని నాని తరువాత ఎలక్షన్స్ లో పోటీ చేయడు అని, గంటా శ్రీనివాసరావు టిడిపి నుండి వైసీపీలో చేరుతు న్నారని, ఇప్పుడు జరుగుతున్న విషయానికి సంబం ధం లేకుండా మాట్లాడటం అనేది ఎంతవరకు సబబు ,పీడీస్ బియ్యం విషయం మాట్లాడినప్పుడు ఇది అవునా కాదా, మీరు అధికార పార్టీ మీరు ప్రజా ప్రతి నిధి దానిని మీరు నియంత్రించాల్సిన బాధ్యత మీకు ఉంది అధికార పార్టీలో ఉండి శాసనసభ్యులుగా ఉ న్నప్పుడు మీ మీద ఒక బాధ్యత ఉంటుంది అంతేకానీ ఈ ఆరోపణలు వచ్చినప్పుడు మీ ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదు,జగ్గయ్య పేట నుండి కాకినాడ పోర్ట్ కి బియ్యం వెళు న్నాయని రెండుసార్లు న్యూస్ పత్రికలలో రావడం అందరికీ తెలిసిన విషయమే దానిని ఏ విధంగా అరికట్టాలి పేదలకు ఏ వి ధంగా బియ్యం అందించాలి అనేది ఆలోచించాలి త ప్పా ఇష్టం వచ్చినట్లు మాట్లాడకూడదు. తెలంగాణ నుంచి వచ్చిన మెసేజ్ ను తెలుగుదేశం పార్టీ కార్యక ర్తలు ఫార్వర్డ్ చేస్తే వాళ్ళమీద నాన్ బైయిలబుల్ కేసు లు పెట్టడం పోలీసులు హడావుడి చేయడం వాళ్లు దొ రకకపోతే వారి కుటుంబ సభ్యులను తీసుకెళ్లి హిం సించడం. ఈరోజు వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద పోస్టులు పె డుతున్నారు మీ మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబు మీద ఇష్టాను రాజ్యంగా మాట్లాడుతున్నారు టిడిపి నాయకులు, కార్యకర్తలు మీద వైసీపీ నాయకులు కా ర్యకర్తలు కేసులు పెడితే పోలీసులు ఏ విధంగా ముం దుకు వస్తున్నారో, వారు హైదరాబాధ్ లోనో లేకపోతే ఇంకా ఎక్కడ ఉన్నారో వారిని పట్టుకోవడానికి వారి మీద కేసులు పెట్టడానికి పోలీసులు ఎంతైతే శ్రద్ధ చూ పుతున్నారో అదేవిధంగా వైసీపీ నాయకులు మాట్లా డే మాటలు వారు పెట్టే పోస్టులు మీద మా కార్యకర్తలు కేసులు పెట్టినప్పుడు కూడా పోలీసులు అదేవి ధంగా యాక్షన్ తీసుకుంటే బాగుంటుంది,అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద ఎవరి మీద అయి తే అక్రమ కేసులు పెట్టారో వారికి న్యాయం జరిగేంత వరకు మేము ,తెలుగుదేశం పార్టీ అండగా ఉంటా మ ని ఈ సందర్భంగా తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేని రాధాకృష్ణ, దూళిపాళ్ల లక్ష్మణరావు, పావులూరి వెంకటరమణ, మారేపల్లి శౌరి, కటికల అనిల్, కర్రీ చిన్న, వేదులాపురి సైద, మెడక కోటేశ్వరరావు, తింమ్మసర్తి రామారావు , కర్ల జోజి తదితరులు పాల్గొన్నారు

## నేడే నరసరావుపేటలో గుర్రం జాషువా విగ్రహావిష్కరణ




నరసరావుపేట,సెప్టెంబరు 27, ప్రజాపాలన ప్రతినిధి: నవయుగ కవి చక్రవర్తి కవికోకిల బిరుదాంకితులు భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు అందుకున్న సామాజికవేత్త గుర్రం జాషువా 126వ జయంతిని పురస్కరించుకుని నరసరావుపేట పల్నాడు రోడ్ లో ఉన్న ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుర్రం జాషువా మనవడు ప్రభావతి పౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ బి.ఆర్ సుశీల్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు పాల్గొననున్నట్లు తెలిపారు. గౌరవ అతిథులుగా రాష్ట్ర హెూం శాఖ మాత్యులు మేకతోటి సుచరిత గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు అధికారులు పట్టణ ప్రముఖులు, జాషువ అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొననున్నట్లు సుశీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట, వినుకొండ నియోజకవర్గాల ప్రజలు సాహితీవేత్తలు జాషువా అభిమానులు కవులు కళాకారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# సినిమాషో

## 'పుష్ప' దూకుడు అక్కడ కూడా షురూ ఐనట్టే!



అల్లు అర్జున్ – సుకుమార్ కాంబినేషన్లో 'పుష్ప' సినిమా రూపొందుతోంది. చిత్రీకరణ పరంగా ఈ సినిమా ముగింపుదశకి చేరుకుంది. ఎర్రచందనం అక్రమరవాణా నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. అడవి నేపథ్యంలో అనూహ్యమైన మలుపులతో ముందుకు సాగనుంది. ఇంతవరకూ తాను చేస్తూ వచ్చిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రను అల్లు అర్జున్ ఈ సినిమాలో పోషిస్తున్నాడు. ఆయన లుక్ ను డిఫరెంట్ గా డిజైన్ చేసిన తీరు అందరిలో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్ – ముత్తంశెట్టి మీడియా వారు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలు ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. మొదటి భాగాన్ని క్రిస్మస్ కానుగా డిసెంబర్ లో విడుదల చేయనున్నారు. ఇది పాన్ ఇండియా సినిమా .. తెలుగుతో పాటు వివిధ భాషల్లో విడుదల చేయనున్నారు. అలా మహారాష్ట్రలోను ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. అక్టోబర్ 22వ తేదీ నుంచి మహారాష్ట్రలో థియేటర్లు ఓపెన్ కానున్నాయి. ప్రభుత్వం నుంచి అందుకు సంబంధించిన అనుమతులు కూడా వచ్చాయి. విడుదలకు ముస్తాబైన సినిమాలన్నీ అక్కడి థియేటర్లకు రావడానికి క్యూ కడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ 'లాల్ సింగ్ చద్దా' కూడా డిసెంబర్లో థియేటయర్లకు రానుందనే టాక్ వచ్చింది. అదే జరిగితే అక్కడ 'పుష్ప' సినిమాకు గట్టి పోటీ ఎదురైనట్టేనని అంతా అనుకున్నారు. కానీ ఆ గండం కాస్తా గట్టెక్కేసింది .. 'లాల్ సింగ్ చద్దా' సినిమాను డిసెంబర్ లో థియేటర్లకు తీసుకురావాలనే ఆలోచనను వాయిదా వేసుకున్నారు. 'వాలెంటైన్స్ డే' సందర్భంగా ఈ సినిమాను విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారు. అందువలన ఇక ఇప్పుడు అక్కడ 'పుష్ప'కు గట్టి పోటీ లేనట్టే అయింది. ఇక ఆ స్థాయిలో అక్కడ 'పుష్ప' దూకుడును అడ్డుకునే సినిమాలేవీ లేవు. 'లాల్ సింగ్ చద్దా' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఒక వైపున దేశభక్తి .. మరో వైపున ప్రేమకథతో ఈ సినిమా సాగుతుంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యాక్షన్ .. ఎమోషన్స్ ఒక రేంజ్ లో ఉండనున్నాయి. ఈ సినిమాలో నాగచైతన్య ఒక ముఖ్యమైన పాత్రను పోషించాడు. ఆయన పాత్ర ద్వారానే ఎక్కువ ఎమోషన్ కనెక్ట్ అవుతుందని అంటున్నారు. తెలుగులోను ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. ఇంతవరకూ ఆమిర్ ఖాతాలో నమోదైన సంచలనం విజయాల్లో ఈ సినిమా కూడా చేరుతుందేమో చూడాలి.

## 'ఆర్ఆర్ఆర్' కొత్త రిలీజ్ డేట్ రెడీ ?



క్రేజీ భారీ మల్టీస్టారర్ 'ఆర్ఆర్ఆర్' సినిమా పోస్ట్ ఫోన్ అయిన సంగతి తెలిసిందే. అయితే, అక్టోబర్ 22 నుండి థియేటర్లు తిరిగి తెరవడానికి అనుమతిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దాంతో పెద్ద సినిమాలు తమ రిలీజ్ డేట్స్ ను ఫిక్స్ చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా కొత్త రిలీజ్ డేట్ ను ప్రకటించే అవకాశం ఉంది . ఇప్పటికే 2022 సంక్రాంతికి 'ఆర్ఆర్ఆర్' రిలీజ్ ను ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దాదాపు నాలుగు వందల కోట్లకు పైగా బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్యాన్ ఇండియా మూవీలో అజయ్ దేవగన్, సముద్రఖని, శ్రీయా అలాగే విదేశీ నటీనటులు కూడా నటిస్తున్నారు. డీవీవీ ఎంటెర్టైన్మెంట్స్ పతాకం పై దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. మరి నేషనల్ రేంజ్ లో భారీ అంచనాలు ఉన్న నిజమైన మల్టీస్టారర్ కాబట్టి, ఈ సినిమాకి పోటీగా ఏ సినిమా రిలీజ్ కాదు.

## 'గాడ్ ఫాదర్'లో మెగాస్టార్ తో శోభన.. ?



మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ ఫాదర్'లో మరో సీనియర్ హీరోయిన్ శోభన ఒక ప్రత్యేక పాత్రలో నటిస్తోందని తెలుస్తోంది. ఆమె పాత్ర ఎమోషనల్ గా ఉంటుందట. దర్శకుడు మోహన్ రాజా, ఆమె క్యారెక్టర్ ను ప్రత్యేకంగా డిజైన్ చేశాడట. మలయాళ వెర్షన్ లో 'మంజు వార్యర్' పాత్రనే తెలుగు వెర్షన్ లో శోభన నటిస్తోందని టాక్ నడుస్తోంది. ఇక ఈ సినిమాను మెగా అభిమానులకు ఫుల్ జోష్ ని ఇచ్చేలా సినిమాని తెరకెక్కించాలని దర్శకడు మోహన్ రాజా పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక ఈ సినిమాలో మెగాస్టార్ లుక్ వెరీ స్టైలిష్ గా ఉండబోతుంది. అందుకే ఈ చిత్రం పై రోజురోజుకు అంచనాలు రెట్టింపు అవుతున్నాయి. కాగా ఇక ఈ సినిమాలో మెగాస్టార్ అనుచరుడి పాత్ర చాల కీలకంగా ఉంటుంది. ఆ పాత్రలో సల్మాన్ ఖాన్ నటిస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలిమ్స్, ఎన్వీఆర్ సినిమా సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి.

## విజయ్ దేవరకొండ కథ ఏమైంది శివ నిర్వాణ?



టాలీవుడ్ లో విభిన్నమైన కథలతో .. విజయాలతో దూసుకుపోతున్న యంగ్ డైరెక్టర్లలో శివ నిర్వాణ ఒకరు. అనిల్ రావిపూడి తరువాత తన మార్కు చూపిస్తున్న దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకుంటున్నాడు. 'నిన్ను కోరి' సినిమాతో ఒక కొత్త ప్రేమకథను ఆయన ప్రేక్షకులకు పరిచయం చేశాడు. తనని ప్రేమించిన హీరోకి .. తనకి పెళ్లి అయిన తరువాత హీరోయిన్ ఆశ్రయం ఇవ్వడం కొత్త పాయింట్. ఈ సినిమా భారీ విజయంతో పాటు ఆయనకి అభినందనలు తెచ్చిపెట్టింది. ఆ తరువాత సినిమాగా ఆయన చైతూతో 'మజిలీ' సినిమా చేశాడు. ఈ సినిమాలోనూ ఆయన ప్రేమ – పెళ్లి అనే రెండు ఎమోషన్స్ ను కలుపుతూ అల్లిన కథ ప్రేక్షకులకు విపరీతంగా నచ్చేసింది. కథలోని ఈ రెండు అంశాల కారణంగా ఫ్యామిలీ ఆడియన్స్ ను ఈ సినిమా విపరీతంగా థియేటర్లకు రప్పించింది. అలా ఆ సినిమాతో సక్సెస్ ను అందుకున్న ఆయన ఇక ఫ్యామిలీ ఆడియన్స్ కోసమే చేసిన సినిమా 'టక్ జగదీష్. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన ఆయన ఇటీవలే ఈ సినిమాను థియేటర్లకు తీసుకొచ్చాడు. కథ పాతదే అనే టాక్ వినిపించింది. అయితే ఆ విషయాన్ని నానితో ఆయన ముందుగానే చెప్పించాడు కాబట్టి సమస్య లేదు. ఇక విజయ్ దేవరకొండతో తాను ఒక సినిమా చేయనున్నట్టు ఆయన కొంతకాలం క్రితమే చెప్పాడు. కథ విజయ్ దేవరకొండకి నచ్చిందని కూడా అన్నాడు. నాని సినిమా తరువాత ఆ ప్రాజెక్టు పట్టాలెక్కుతుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తరువాత ఎక్కడా కూడా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలేదు. వాయిదా పడిందనే టాక్ కూడా వినిపించడం లేదు. రీసెంట్ గా తాను మరో ప్రేమకథను రెడీ చేసుకుంటున్నట్టుగా శివ నిర్వాణ చెప్పడం .. %చీచీ%4 అనే హ్యాష్ ట్యాగ్ ఇవ్వడం వలన విజయ్ దేవరకొండతో సినిమా లేనట్టేననే విషయంలో కొంచెం కొంచెంగా క్లారిటీ వస్తోంది. శివ నిర్వాణ వైజాగ్ బీచ్ లో .. ప్రశాంతమైన వాతావరణంలో కూర్చుని తన తదుపరి సినిమా కోసం కథను రెడీ చేసుకుంటున్నాడు. తాను ఒక ప్రేమకథను రాసుకుంటున్నానీ .. సముద్రంలోకి కెరటాల మాదిరిగా ఆ ప్రేమకథ చాలా స్వచ్ఛంగా ఉంటుందని వీడియో చేస్తూ మరీ చెప్పాడు. దాంతో ఆయన విజయ్ దేవరకొండ కోసం రెడీ చేసుకున్న కథ పక్కన పెట్టేసినట్టేనని అనుకోవాలి. పాన్ ఇండియా కథలపైనే విజయ్ దేవరకొండ దృష్టి పెడుతూ ఉండటమే ఈ సినిమా కథ కార్యరూపాన్ని ధరించకపోవడానికి కారణమని చెప్పుకుంటున్నారు. ఇక శివ నిర్వాణ రెడీ చేస్తున్న ప్రేమకథలో నాయకుడు నాగచైతన్యనే అనే టాక్ మాత్రం బలంగానే వినిపిస్తోంది.

## మహా సముద్రం ట్రైలర్ కి 7 మిలియన్ వ్యూస్!




శర్వానంద్, సిద్దార్థ్, అదితి రావు హైదరి, అను ఇమ్మన్యూయేల్ ప్రధాన పాత్రల్లో అజయ్ భూపతి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం మహా సముద్రం. %ూఖ% ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని సుంకర రామబ్రహ్మం నిర్మిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కి సిద్ధం అవుతుండటం తో చిత్ర యూనిట్ ఇటీవల ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. సోషల్ మీడియాలో ట్రైలర్ వైరల్ అవుతూ ఉండగా, యూ ట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ 7.1 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకుంది. అంతేకాక 200కే కి పైగా లైక్స్ ను సొంతం చేసుకోవడం జరిగింది. జగపతి బాబు, రావు రమేష్, గరుడ రామ్ లు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం చైతన్ భరద్వాజ్ అందిస్తున్నారు. రాజ్ తోట సినిమాటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. ప్రవీణ్ కేఎల్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 14 వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

## విడాకుల ప్రచారంపై శిల్పాశెట్టి ఇన్నాళ్లికి వివరణ



భర్త రాజ్ కుంద్రా అశ్లీల కేసులో అరెస్టైన రెండు నెలల తర్వాత జైలు నుండి విడుదలయ్యాడు. వ్యాపారవేత్త కుంద్రా అశ్లీల కంటెంట్ ను తయారు చేశాడని వాటిని యాప్ ల ద్వారా మార్కెటింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ కుంభకోణంలో కుంద్రా భార్య బాలీవుడ్ నటి శిల్పాశెట్టి కూడా స్కానర్ పరిధిలో ఉంది. ఇప్పటికీ తన భర్త అరెస్టు కేసు గురించి ప్రశ్నల నుండి తప్పించుకోలేని పరిస్థితిని శిల్పాజీ ఎదుర్కొంటున్నారు. ప్రెస్ లో ప్రసంగిస్తున్నప్పుడు శిల్పను రాజ్ గురించి పదే పదే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ ఆమెకు ఈసారి తగిన సమాధానం తోచింది. ఆమె సమాధానమిస్తూ.. "ప్రధాన రాజ్ కుంద్రా హూనా? ప్రధాన ఉస్కే జైసి లగ్తీ హూన్? నహీ నహీ.. ప్రధాన కౌన్ హూన్ (నేను రాజ్ కుంద్రా? నేను అతనిలా కనిపిస్తున్నానా? నేను ఎవరు)? అంటూ శిల్పాశెట్టి జవాబిచ్చారు. ఒక సెలబ్రిటీగా మీరు ఎప్పుడూ ఫిర్యాదు చేయకూడదు. మీరు ఎప్పటికీ వివరించకూడదు. యే మేరి జిందగీ కి ఫిలాసఫీ రాహి హై (ఇది నా జీవిత తత్వశాస్త్రం)... అని అన్నారు. అంతకుముందు రాజ్ గురించి ఆమెను ప్రశ్నించినప్పుడు తన భర్త ఏమి చేస్తున్నాడో తనకు తెలియదని చెప్పగా ఈసారి జవాబు మారింది. రాజ్ను జ్యుడీషియల్ కస్టడీ కింద ఆర్థర్ జైలులో ఉంచారు. కొన్ని యాప్ ల ద్వారా అశ్లీల చిత్రాల సృష్టి ప్రచురణకు సంబంధించిన కేసులో 46 ఏళ్ల రాజ్ కుంద్రాని అరెస్టు చేశారు. ఇటీవలే ఆయన బెయిల్ పై విడుదలయ్యాక శిల్పాశెట్టి తిరిగి తన సంసార జీవితాన్ని అతడితో పంచుకుంటున్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా శిల్పాశెట్టి తన భర్త నుంచి విడాకులు కోరుకుంటోందని కథనాలొచ్చాయి. కానీ దానికి కూడా శిల్పాశెట్టి తన వ్యవహార శైలితో కౌంటర్ వేశారు. తమ మధ్య బంధం మునుపటి కంటే బలపడిందని శిల్పాశెట్టి అనడం చర్చకు వచ్చింది. కొన్నిటిని మర్చిపోవాలంటే పనిలో పడిపోవాలంటూ ఇప్పుడు షో బిజ్ లో బిజీ అయిపోయింది. మునుముందు తన వ్యాపారకలాపాల్లోనూ బిజీ కానున్నారు. ఇక తన వారసులతో నిరంతరం శిల్పాశెట్టి సెలబ్రేషన్స్ కి సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. శిల్పా ఆగష్టులో పనిని తిరిగి ప్రారంభించింది. సూపర్ డాన్సర్ పై న్యాయమూర్తులలో ఒకరిగా కొనసాగుతున్నారు. ఇటీవల విడుదలైన హాస్యం.. హంగామా 2 తో ఒక దశాబ్దం తర్వాత శిల్పా సినిమాల్లోకి తిరిగి వచ్చారు. ప్రియదర్శన్ వల్ల ఇది సాధ్యమైంది. ఈ చిత్రం జూలై 23 నుండి డిస్నీం హాట్స్టార్లో ప్రసారం అవుతోంది. తదుపరి యాక్షన్ రొమాంటిక్ కామెడీ నికమ్మలో శిల్పాశెట్టి నటిస్తుంది. సబ్బీర్ ఖాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. రాజ్ జ్యుడీషియల్ కస్టడీలో ఆర్థర్ జైలులో కొంతకాలంగా ఉన్నాడు. కొన్ని యాప్ల ద్వారా అశ్లీల చిత్రాల సృష్టి ప్రచురణకు సంబంధించిన కేసులో 46 ఏళ్ల కుంద్రాని అరెస్టు చేశారు. అతడిని ముంబై పోలీసులు జూలైలో అరెస్టు చేశారు. సెప్టెంబర్ 20 న చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ భాజీపాలే ద్వారా రూ .50 వేల బాండ్ అందించినప్పుడు వ్యాపారవేత్తకు బెయిల్ మంజూరు అయింది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com